

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 350 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 25 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగి ఘోర ప్రమాదం



- 427 మంది రోహింగ్యాలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా
- మే 9, 10 తేదీల్లో ఈ విషాద ఘటనలు
- ఇది సముద్రంలో జరిగిన అత్యంత దారుణమైన ఘటనగా ఐరాస ఆందోళన
- మయన్మార్‌లోని పరిస్థితుల వల్లే రోహింగ్యాల ప్రమాదకర వలసలు
- ప్రాణాలతో బయటపడ్డ కొద్దిమంది, మిగిలిన వారి కోసం గాలింపు

మయన్మార్ తీర ప్రాంతంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు ఓడలు మునిగిపోయాయి. ఈ ఘోర దుర్ఘటనల్లో

## టాలీవుడ్‌కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్..

### 'రిటర్న్ గిఫ్ట్' తప్పదంటూ వ్యాఖ్య!

- ★ ఏపీ ప్రభుత్వం పట్ల సినీ పెద్దలకు కృతజ్ఞత లేదని పవన్ కల్యాణ్ ఆవేదన
- ★ ముఖ్యమంత్రిని కలవకపోవడంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి
- ★ గత ప్రభుత్వ వేధింపులు మరిచారంటూ చురకలు
- ★ వ్యక్తిగత టికెట్ ధరల వినతులు ఇక కుదరవని స్పష్టీకరణ



అమరావతి : తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దల వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా, కనీసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు కూడా సినీ ప్రముఖులు ముందుకు రాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సినీ రంగాన్ని, అగ్ర నటులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేసిందో అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వ్యక్తులను కాకుండా, పరిశ్రమ అభివృద్ధిని మాత్రమే దృష్టిలో ఉంచు కుంటుందని స్పష్టం చేశారు. సినీ పరిశ్రమ నుంచి అందిన ఈ 'రిటర్న్ గిఫ్ట్'ను తగిన రీతిలోనే స్వీకరిస్తానని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే జూన్ 1 నుంచి థియేటర్లు మూసి వేస్తామంటూ ఇటీవల ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు చేసిన హెచ్చరికలు, ఆ తర్వాత ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన చర్చల అనంతరం అలాంటిదేమీ లేదని ప్రకటించిన పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

### గత ప్రభుత్వ ఇబ్బందులు మర్చిపోయారా?

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఏ లక్ష్యం కష్టం కాదు: ప్రధాని మోదీ

### ఒక రాష్ట్రం- ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ

- 2027నాటికి వికసిత్ భారత్‌గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్‌తో నీతి ఆయోగ్ సమావేశం జరిగింది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని,
- ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు.




ఢిల్లీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని, అసాధ్యమనేది ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం ఢిల్లీలో జరిగింది. అభివృద్ధి వేగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 2027నాటికి వికసిత్ భారత్‌గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్‌తో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని నినదించారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్ గురించి చర్చించారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల నిర్మాణం కోసం కృషి చేయాల్సిన

## కవిత చెప్పిన దెయ్యం ఆయనే..



- అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు.
- రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు.
- కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్, మే 24: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ తీవ్ర దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖపై అధికార పార్టీ నేతలు స్పందిస్తూ.. ఇదంతా డ్రామా అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే కాంగ్రెస్‌పై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై కూడా మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్‌లో కలకలం సృష్టిస్తున్న కవిత లేఖ, కేటీఆర్ కామెంట్స్‌పై మంత్రి సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ప్రతిపక్ష ముఖ్యమంత్రులతో టీ తాగుతూ ప్రధాని మోడీ ముచ్చట్లు..

### నవ్వులే.. నవ్వులు..!

ఢిలీ :ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీవలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి.



మిగతాది 2లో

## ఇక వానలే వానలు



- దాదాపు 16 ఏళ్ల తరువాత నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళ తీరాన్ని తాకాయి.
- ఏపీలో జూన్‌లోనే విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.
- గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల

అమరావతి, మే 24: నైరుతి రుతుపవనాలకు సంబంధించి ఐఎండీ గుడ్‌న్యూస్ చెప్పింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు

## కేరళకు తొలకరి పలకరింత ముందుగా వచ్చేసిన నైరుతి



- 16 ఏళ్ల తర్వాత తొలిసారి ముందస్తురాక
- రాబోయే అయిదు రోజుల్లో ఏపీ, తెలంగాణలో వర్షాలు
- అప్పుడే రెండు రాష్ట్రాల్లో చల్లబడుతున్న వాతావరణం
- తమ అంచనాలు తప్పాయంటున్న నిపుణులు

హైదరాబాద్ : కొద్ది రోజులుగా ఉగ్ర భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు చల్లని కబురు అందింది.. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే

## నీతి ఆయోగ్ సమావేశంలో ఆ విషయాన్ని నొక్కి చెప్పిన రేవంత్..

హైదరాబాద్: భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు సాగుతున్న ప్రస్తుత సమయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం, సహకారం, సమాఖ్య స్ఫూర్తి అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలను కేవలం ప్రయోగశాలలుగా మాత్రమే కాకుండా జాతీయ వృద్ధికి అవసరమైన చోదక శక్తిగా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సహకార ఫెడరలిజమ్ శక్తిని వినియోగించి సమానత్వం, న్యాయం, శ్రేయస్సుతో పాటు అందరికీ సమాన అవకాశాలు అందించే భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10 వ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. దేశ సమగ్రాభివృద్ధి, తెలంగాణ పునర్నిర్మాణానికి అనుసరిస్తున్న విధివిధానాలు, భవిష్యత్తు లక్ష్యాలను సమగ్రంగా వివరించారు. తెలంగాణ రైజింగ్‌తో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ మాడల్‌ను సమావేశంలో ఆవిష్కరించారు.




మిగతాది 2లో

- న్యాయం, శ్రేయస్సుతో పాటు అందరికీ సమాన అవకాశాలు అందించే భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.
- రాష్ట్రంలో చేపట్టిన అనేకానేక కార్యక్రమాలను సమగ్రంగా వివరించి
- అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ఆర్థిక చేయూతను
- "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను
- తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు.

## అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం



- గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం
- గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.
- రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని
- 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

# ఇక వానలే వానలు

జూన్ మొదటి వారంలో కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ జూన్‌లో రావాల్సిన రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించినట్లు ప్రకటించింది వాతావరణ శాఖ. ఐఎండీ ప్రకారం నైరుతి రుతుపవనాలు ఈరోజు (శనివారం) కేరళలో ప్రవేశించినట్లు వెల్లడించింది. సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయని పేర్కొంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించాయి. గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఎనిమిది రోజుల ముందుగా నైరుతి రుతుపవనాలు వచ్చేసిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ రెండో వారంలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతవారణ శాఖ పేర్కొంది. గడిచిన ఐదు సంవత్సరాల్లో రుతుపవనాలు మే చివరన, లేదా జూన్ మొదటి వారంలో కేరళకు వచ్చాయి. ముఖ్యంగా 2023లో అయితే వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతి రుతుపనాలు కేరళ తీరాన్ని తాకాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఎనిమిది రోజులు ముందుగానే రుతుపవనాలు కేరళను తాకడంతో ఇక రాష్ట్రంలో కూడా జూన్‌లోనే వర్షాలు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా ఈసారి ముందే నైరుతి రుతుపవనాల రాకతో అత్యధికంగా వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే

# ఏ లక్ష్యం కష్టం కాదు: ప్రధాని మోదీ

అవసరం ఉందన్నారు. ఆవిష్కరణ, స్థిరత్వం అనేది నగరాల అభివృద్ధికి చోదక శక్తులుగా ఉండాలని సూచించారు. రాష్ట్రాలు ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేసుకోవాలని మోదీ నిర్దేశించారు. అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఒక రాష్ట్రం-ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, యోగి ఆదిత్యనాథ్, సుఖ్వీందర్ సింగ్ సుక్కూ, ఎంకే స్టాలిన్, హేమంత్ సోరన్ సహా పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు హాజరయ్యారు. అలాగే, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్? నాథ్ సింగ్?తో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టాలీవుడ్‌కు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్..

# 'రిటర్న్ గిఫ్ట్' తప్పదంటూ వ్యాఖ్య!

చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, తెలుగు సినీ రంగంలోని వారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారి కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సమయంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "అందరూ కలిసి రావాలి అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించిందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా?" అని ప్రశ్నించారు.

### ఇకపై వ్యక్తిగత విజ్ఞప్తులు కుదరవు

"ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు 'అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు' అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకు అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా" అని స్పష్టం చేశారు.

### థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలపై ఆరా

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత శాఖలతో సమీక్షించారు. సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అధికంగా ఉండటం, తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడం వంటి అంశాలపై ప్రేక్షకుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై దృష్టి సారించారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లోని మల్టీప్లెక్సుల నిర్వహణ, టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సినిమా రంగంలోని 24 విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నట్లు సమాచారం.

## మయన్మార్ తీరంలో రెండు ఓడలు

# మునిగి ఘోర ప్రమాదం

సుమారు 427 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని ఐక్యరాజ్య సమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వార్త నిజమైతే, ఇటీవలి కాలంలో సముద్రంలో జరిగిన అతి పెద్ద విషాదాల్లో ఒకటిగా ఇది నిలిచిపోతుందని ఐరాస పేర్కొంది. ఐక్యరాజ్య సమితి అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, మే 9వ తేదీన జరిగిన మొదటి ప్రమాదంలో ఒక నౌక మునిగిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న 267 మందిలో కేవలం 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడి ఉంటారని తెలిపింది. మిగిలిన వారు గల్లంతయ్యారు. ఆ తర్వాత మే 10వ తేదీన మరో నౌక కూడా ఇదే విధంగా ప్రమాదానికి గురైంది. ఈ రెండో నౌకలో ఉన్న వారిలో 21 మంది మాత్రమే సురక్షితంగా ఒడ్డుకు చేరారని సమాచారం. ఈ రెండు ఘటనల్లో కలిపి మొత్తం 427 మంది మరణించి ఉండవచ్చని ఐరాస అంచనా వేస్తోంది. ఈ ప్రమాదాలకు గల కచ్చితమైన కారణాలపై ఐరాసకు అనుబంధంగా పనిచేస్తున్న శరణార్థి విభాగం విశ్లేషణ జరుపుతున్నట్లు సమాచారం. మయన్మార్‌లో నివసించే రోహింగ్యాలు అనేక సంవత్సరాలుగా వివక్షకు, హింసకు గురవుతున్నారు. 2017లో మయన్మార్ సైన్యం చేపట్టిన కఠిన చర్యల కారణంగా లక్షలాది మంది రోహింగ్యాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు వలస వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. అయితే, గత ఏడాది మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం, రోహింగ్యాలపై దాడులు, అణచివేత మరింత పెరిగాయని వార్తలు వస్తున్నాయి. దీంతో, బంగ్లాదేశ్‌లోని శిబిరాల్లో ఇప్పటికే కిక్కిరిసిపోయిన జనాభా, అక్కడి దుర్భర పరిస్థితుల కారణంగా అనేకమంది రోహింగ్యాలు ఇతర దేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే, వారు ఏజెంట్ల మాటలు నమ్మి, ప్రమాదకరమైన సముద్ర మార్గాల ద్వారా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు చేరుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి ప్రయాణాల్లోనే తరచూ ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

## ప్రతిపక్ష ముఖ్యమంత్రులతో

# టీ తాగుతూ ప్రధాని మోడీ ముచ్చట్లు..

మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## పోలవరం డెడ్ స్టోరేజీ నీటి

# ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం

**గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ**

**కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ**

**గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన**

**ఏపీని అడ్డుకోవాలని సీడబ్ల్యూసీకి తెలంగాణ విజ్ఞప్తి**

పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని

# కేరళకు తొలకరి పలకరింత ముందుగా వచ్చేసిన నైరుతి

మొదటి పేజి తరువాయి

నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత దేశంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతు పవనాలు తమ అంచనాల కంటే ముందుగా వచ్చేశాయని నిపుణులు తెలిపారు. చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23వ తేదీన కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. అయితే.. 1918లో అత్యంత వేగంగా మే 11వ తేదీన కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18వ తేదీ నాటికి కానీ ప్రారంభం కాలేదు. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9వ తేదీన కేరళలోకి ప్రవేశించాయి. ఇక.. గతేడాది మే 30వ తేదీన, 2023లో జూన్ 8వ తేదీన, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

దక్షిణాది రాష్ట్రాల్లో మారిన వాతావరణం

దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్నాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29వ తేదీ వరకు కేరళ, తీరప్రాంత కర్నాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

### పశ్చిమ రాష్ట్రాల అంచనా

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఉత్తరాది రాష్ట్రాల అంచనా..

మే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్ముకశ్మీర్, లద్ధాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝార?ండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది. మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## అందరికీ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

# కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం

మొదటి పేజి తరువాయి

వైరా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 ప్రైవేట్ కంపెనీల సహకారంతో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్,విండ్ పవర్, సోలార్ పవర్, పంపు స్టోరేజ్ పవర్,హైడల్ పవర్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి అక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్తును మన రాష్ట్రానికి తెచ్చుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. అంతేకాకుండా రాజస్థాన్ రాష్ట్రంలోని ఎడారుల్లో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని అన్నారు. విద్యుత్ విషయంలో అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్లస్ పవర్ ను అందిస్తున్నామని చెప్పారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమీ చేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేశారని విమర్శించారు.ఫామ్ హౌస్ లో పడుకున్న నాయకులు ఈరోజు బయటకు వచ్చి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ముసలి కన్నీరు కారుస్తున్నారని కేసీఆర్ ను పరోక్షంగా విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు ఆదాయాన్ని దోపిడీ చేస్తే న్యాయమా రాష్ట్ర సంపదను కాంగ్రెస్ ప్రజలకు పంచితే అన్యాయమా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి రూపాయిని పోగేసి ప్రజలకు పంచుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశాలు స్వయంఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని సూచించారు. నేడు వచ్చిన చిన్న అవకాశం నుంచి ప్రతి మెట్టు ఎదిగి పెద్ద అవకాశాలకు మార్గం సుగుమం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం విలువైనదిగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సుమారు 90 లక్షల కుటుంబాల పేదలకు సన్నబియ్యం ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు వైరా ఎమ్మెల్యే తో కలిసి భట్టి అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, , సింగరేణి సిఎండి బలరాం నాయక్ , రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి ,నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు , సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, మేడ ధర్మారావు , స్వర్ణ నరేందర్, వడ్డే నారాయణ, సూరంపల్లి రామారావు, కోసూరు శీను , దొబ్బల సౌజన్య , నంబూరి కనకదుర్గ,ధర్నా రాశేఖర్, కొప్పురావూరి శబరి నాథ్ , మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# నీతి ఆయోగ్ సమావేశంలో ఆ విషయాన్ని నొక్కి చెప్పిన రేవంత్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో చేపట్టిన అనేకానేక కార్యక్రమాలను సమగ్రంగా వివరించి అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ఆర్థిక చేయూతను అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

చిన్న చిన్న అంశాలకు గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు.. ఫారెస్ట్ అధికారులకు మంత్రుల ఆదేశం

దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆర్థిక, పాలనాపరమైన ప్రాధాన్యతలపై చర్చించడానికి ఈ వేదిక నుంచి మాట్లాడటం గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నానంటూ.. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముందుగా పహల్గామ్ ఘటనను తీవ్రంగా ఖండించారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో దేశ సాయుధ దళాలు చేపట్టిన ప్రతి చర్యకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. దేశంలో శాంతి, ఐక్యతను కాపాడుకోవాలన్న సంకల్పానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మన వీరుల ధైర్యానికి, త్యాగాలకు వందనాలు. 1971 లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో దేశానికి చిరస్మరణీయ విజయం అందించిన మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితం" అని అన్నారు. "దేశ స్వాతంత్రం సాధించి వందేళ్లయ్యే 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో కూడిన వికసిత్ భారత్ లక్ష్యాలను నిర్దేశించుకోవడం స్ఫూర్తి దాయకం. ఆ లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం మనకుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణంలో ముందువరుసలో నడవడానికి కీలక పాత్ర పోషించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది.

మాది ప్రజా ప్రభుత్వం.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం : ఎంపీ

దేశం రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారమవుతుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుంది. ఈ సమయంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మద్దతుగా నిలవడంతో పాటు ఆయా రాష్ట్రాల సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం. అదే సమయంలో వెనుకబడిన రాష్ట్రాలకు అవసరమైన ప్రతి సహాయాన్ని కేంద్రం అందించాలి. రాష్ట్రాల మధ్య సమతుల్యత చాలా కీలకం. వికసిత్ భారత్‌కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం తరఫున, ప్రజల తరఫున తెలంగాణ రైజింగ్ 2047 అనే నినాదంతో మా కార్యాచరణ పథకాన్ని సమర్పిస్తున్నాను. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్ మ్యాప్ ప్రతిబింబిస్తుంది. మేం సంకల్పించిన సాహసోపేతమైన మార్పును సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం, భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పని చేయాలని మేం ఆకాంక్షిస్తున్నాం. వన్ ట్రిలియన్ డాలర్ల సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. జాతీయ స్థాయి అంచనాల ప్రకారం ఈ లక్ష్యం 15 ఏళ్లలో సాధ్యమవుతుందని భావిస్తున్నాం. కానీ, ఈ ప్రయాణాన్ని వేగవంతం చేసి పదేళ్లలోపే లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో తెలంగాణ ఉంది.

ప్రతి జిల్లాకో ఫోరెన్సిక్ ల్యాబ్ : బండి సంజయ్

2047 నాటికి జాతీయ జీడీపీకి తెలంగాణ 8 శాతం, అంటే 2.4 ట్రిలియన్ల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేసి తెలంగాణ జాతీయ లక్ష్యాలకు చోదకంగా నిలబడుతుంది. దేశంలో ఇప్పటికే పారిశ్రామిక, సాంకేతిక, పరిపాలనా సంస్కరణల్లో తెలంగాణ అగ్రగామిగా ఉండటం గర్వంగా ఉంది. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా కేవలం 2.9 శాతంగా మాత్రమే ఉంది. ఆర్థిక సహకారం అందించడంలో తెలంగాణ వాటాను గణనీయంగా పెంచాలని కోరుకుంటున్నాం. భారత యూనియన్‌లో అత్యంత డైనమిక్, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఎదగాలని మేం లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. స్థిరమైన, సమ్మిళితమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో పరస్పరం సహకరించుకోవాలి. దేశంలోని 6 మహా నగరాలైన ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌ల పట్టణ జీడీపీలో ప్రధాన వాటాను కలిగి ఉన్నాయి. ముంబయి, ఢిల్లీ లాంటి నగరాలతో పోల్చితే పరిమాణంలో చిన్నదైనప్పటికీ హైదరాబాద్ ఇప్పటికే %+ఞా%లో సుమారు 2.5 శాతం సమకూర్చుతోంది. ఆర్థిక, ప్రతిభ, పెట్టుబడి, సాంకేతిక పురోగతి కేంద్రాలుగా ఉన్న ఈ మహా నగరాల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో గౌరవ ప్రధానమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల నాయకత్వంలో జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

తిరుమలలో నమాజ్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

ఈ టాస్క్‌ఫోర్స్ ఆయా నగరాల్లో ప్రత్యేక సమగ్ర పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, పాలన సంస్కరణలపై ప్రత్యేకమైన వ్యూహం ఉండాలి. జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఊపును తీసుకురావడంతో పాటు లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, ప్రపంచ పట్టణ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ స్థానాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. తెలంగాణ రైజింగ్ 2047 లో మహిళా సాధికారత కీలకం. మహిళల సంఘాలకు పెట్టుబడులు సమకూర్చడం వలన వారి కుటుంబాలు, సంఘాలు, ఆర్థిక వ్యవస్థలో మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది. మహిళా స్వావలంబన, పెట్టుబడులు, చలనశీలత, ఆర్థికాభివృద్ధిని దన్నుగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్'ను ప్రారంభించింది. యువత సాధికారితపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం యువతను సమర్థమైన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, పోలీస్ పాఠశాల, ఏటీసీలు, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ సివిల్ సర్వీసెస్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ ఉప వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు 2024, ఆగస్టు 1న చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సమగ్ర విశ్లేషణ అనంతరం కమిషన్ ఎస్సీల్లోని 59 కులాలను మూడు వర్గాలుగా విభజించాలని సిఫార్సు చేసింది. మారుతున్న కాలానుగుణంగా ఆర్థిక ప్రగతి పథం వైపు నడిపించడానికి తెలంగాణ పారిశ్రామిక రంగం పురోగతికి ప్రగతిశీల విధానాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, కేంద్రీకృత నైపుణాభివృద్ధి వంటి అంశాలతో వ్యూహాత్మక పారిశ్రామికీకరణ ఎజెండాను తెలంగాణ అనుసరిస్తోంది. తెలంగాణ రాష్ట్రం తమదైన ఆర్థిక వ్యవస్థలతో పూర్తి పట్టణ (కోర్ అర్బన్)-పాక్షిక పట్టణ (సెమీ అర్బన్), గ్రామీణ ప్రాంతాలుగా విభజించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాం. హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీని లేదా భారత్ ఫ్యూచర్ సిటీని భారతదేశపు మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. భిన్న రంగాలు, స్థిరమైన పట్టణ-పారిశ్రామిక కేంద్రంగా 30 వేల ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ నగరం నిర్మితమవుతోంది. 15 లక్షల మందికి నివాసం, 7.5 లక్షల మందికి ఉపాధిని కల్పించేలా రూపొందుతోంది. .తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల వృద్ధికి గణనీయంగా దోహదపడే ఈ ప్రాజెక్టులకు భారత ప్రభుత్వం నిర్మాణాత్మక మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. దక్షిణ తెలంగాణలోని కరువు పీడిత మరియు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ఎస్. జైపాల్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జీవనాడి. ఈ పథకం 1,226 గ్రామాల తాగునీటి అవసరాలను, 12.36 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతిని కల్పిస్తుంది. ఈ ఎత్తిపోతల పథకానికి అవసరమైన అనుమతులు ఇవ్వాలని, పథకానికి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద ఆర్థిక సహాయం అందించాలి. స్థిరమైన, సమ్మిళిత పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ఒక నమూనాగా అవతరించింది.

# కవిత చెప్పిన దెయ్యం ఆయనే..

సిస్టర్ స్ట్రోక్‌తో కేటీఆర్‌కు చిన్న మెదడు చితికిపోయిందంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో కమీషన్ తీసుకున్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందుకు రావడానికి ఎందుకు అని ప్రశ్నించారు. గ్లోబెల్స్ ప్రచారంలో కేటీఆర్‌ను మించిన వారు లేరని, కేటీఆర్‌కు గ్లోబెల్ అవార్డు ఇవ్వాలని కామెంట్స్ చేశారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోందని విమర్శించారు. కవిత అన్న దెయ్యం కేటీఆరే కావొచ్చు అంటూ అనుమానం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని తెలిపారు. కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారంలో ఉంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ప్రశంసల కోసమే... ఈడీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ కేసు బుక్ చేశారని తెలిపారు. యుద్ధంలో ట్రంప్ నీతిని మోదీ అమలు చేస్తున్నారని తెలిపారు. అబద్ధాన్ని నిజం చేయడం కోసం కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కేటీఆర్ మర్చిపోయారన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. కేటీఆర్‌కు నీతి నిజాయితీ ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన పత్రికకు సహాయం చేస్తే తప్పా అని నిలదీశారు. గులాబీ కూలీల రూపంలో దోచుకున్న డబ్బు ఎక్కడిదో సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

### కేటీఆర్‌కు మతి భ్రమించింది: టీపీసీసీ చీఫ్

మరోవైపు కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌కు అధికార దెయ్యం పట్టిందని.. కేసీఆర్‌కు పట్టిన దెయ్యం కేటీఆరే అని కవిత చెప్పకనే చెప్పారన్నారు. కవిత ఇచ్చిన ఝులక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించిందంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత లేఖతో మతిభ్రమించిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం స్కాంలో కేసీఆర్‌కు, హరీష్‌రావుకు నోటీసులు అందడంతో షాక్ తిన్న కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. అవినీతిపై కేటీఆర్ మాట్లాడుతుంటే.. అధికార దెయ్యం పట్టిన కేటీఆర్ వేదాలు వల్లించినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ మూడు ముక్కలాటలో ఓ ముక్క కవిత విడిపోవడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నట్లు బీఆర్ఎస్ నేతల మాటగా కవిత లేఖలో స్పష్టంగా చెప్పుకొచ్చారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్‌పై బీజేపీ నేతలు పొగడ్తలు, సానుభూతి తెలుపుతున్నారని అన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మైత్రికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందన్నారు. పదేళ్ల పాలనలో కేటీఆర్ కుటుంబం చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు నరేంద్ర మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకుంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. లిక్కర్ స్కాంలో కవితకు బెయిల్ కోసం బీజేపీ కాళ్లు పట్టుకుంది ఎవరో కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కోమటి రెడ్డి ఒక సీనియర్ మంత్రి అని... కాంగ్రెస్‌లో ఇప్పుడు అంతా బాగుండడంతో తట్టుకోలేని కేటీఆర్ అనవసర విషయాలను ప్రస్తావిస్తున్నారన్నారు. నేషనల్ హెరాల్డ్ ఈడీ కేసు బీజేపీ కక్షపూరితంగా కాంగ్రెస్‌పై సృష్టించిన కేసని.. కాంగ్రెస్ సొంత పత్రికకు ఆ పార్టీ వారు నిధులు ఇవ్వడం అవినీతి ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. అసలు కాళేశ్వరం, మేడిగడ్డ, విద్యుత్ ఒప్పందాలు, ఫార్ములా రేస్ ఇలా ఒకటేమిటి బీఆర్ఎస్ అవినీతి జాబితాకు అంతే ఉండదన్నారు. బీఆర్ఎస్ చేసిన కాంట్రాక్టులు, దందాలు మరిచి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. ఒక వైపు కవిత, మరోవైపు కాళేశ్వరం కేసుతో ఉక్కిరిబిక్కిరవుతున్న కేటీఆర్ ఎటూ పాలుపోక

## ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ

# మహాసభలు జయప్రదం చేయండి

### కేంద్ర కమిటీ సభ్యుడు భాషికర్ల బాబు




వరంగల్ **(కదిలించే వార్త) మే 24:** మహాసభలు జయప్రదానికై ప్రచార జాతాలను ప్రారంభించిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు భాషికర్ల బాబు ఎంసిపిఐ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహనీయుల చిత్రాలతో వారి నినాదాలతో రూపొందించిన ప్రచార జాతలను ఆయన ప్రారంభించారు. అబ్బని కుంట లో ప్రారంభమైన ఈ ప్రచార జాత వరంగల్ హనుమకొండ ప్రధాన రహదారుల్లో ప్రచార రథాలు తిరగడం జరిగినది. ఈ సందర్భంగా ఎంసీపీఐ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు భాషకార్ల బాబు మాట్లాడుతూ, ఈ నెల 26 ,27,28 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత పాలకుల అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను చేపట్టేందుకు ఈ మహాసభల్లో నిర్ణయాలు తీసుకో బోతున్నామని అన్నారు. మా సభలకు రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర, రాష్ట్రాల నాయకత్వం హాజరవుతున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఇచ్చిన హామీలను మరచి దేశ ప్రజలను ఆర్థికంగా సామాజికంగా దెబ్బకొట్టే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుంది. మరోవైపు రైతు వ్యతిరేక చట్టాలను చేస్తూ రైతులను వ్యవసాయానికి దూరం చేసే కుట్రలు పన్నుతా ఉంది. అటు కార్మిక చట్టాలను కూడా పూర్తిగా రద్దు చేస్తూ, కొత్త చట్టాలను తీసుకువస్తూ కార్మికులని వాళ్ళ కుటుంబాలను రోడ్డున పడేసినాయి అన్నారు. కులం, మతం పేరు తోటి ప్రజలలో విచ్ఛిన్నం సృష్టించి కాలాన్ని గడుపుకుంటున్నారు. తక్షణమే ఆపరేషన్ కాగార్ ను ఆపివేయాలని డిమాండ్ చేశారు. మరోపక్క కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులకు ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే ఆర్థిక బడ్జెట్ లోగా ఉందనే పేరుతో ప్రజలను మోసగిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రైతులు రోడ్లపై వరి ధాన్యాలను కొనుగోలు చేయక ధర్నాలు రాస్తారోకోలు చేస్తుంటే కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేదు అని ప్రజల పట్ల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ, కాలం గడిపే పాలకులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ మహాసభల్లో అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్రావు, సింగతీ సాంబయ్య, అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు మాదం తిరుపతి, తాటికొండ రవి, రమేష్, నరసయ్య, రాజేష్, అరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగును మరింత ప్రోత్సహించాలి

**విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, **(కదిలించే వార్త) మే 24:** మునగ సాగును మరింత ప్రోత్సహించాలని, పంట సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, డిఆర్డిఏ, వెలుగు సిబ్బందితో మునగ సాగుపై కన్వర్జెన్స్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అద్భుతమైన పోషక విలువలు కలిగిన, లాభదాయకమైన, ఆర్థికమైన అంశంగా మునగను పరిగణించవచ్చుని, జిల్లాలో మునగ సాగును ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో బ్రహ్మసముద్రం, రాయదుర్గం మండలాల్లో మునగ పంట సాగు ఒక్కో మండలంలో 100 ఎకరాల చొప్పున చేపట్టేందుకు లక్ష్యం నిర్ణయించగా, ఆయా మండలాల్లో 100 ఎకరాలు ఉంటే ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయవచ్చని, అందుకు అనుగుణంగా మునగ సాగును చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఎకరాకు 6 నుంచి 8 వేల చెట్లతో పంట పండించవచ్చని, ప్రణాళిక ప్రకారం క్షేత్రస్థాయిలో పంట సాగును అమలు చేయాలన్నారు. పంటగానే కాకుండా మునగ ఔషధ తయారీలో, పౌడర్ గా, నూనెగా తయారు చేసి ఉపయోగించవచ్చని, రైతులు పెద్దఎత్తిన మునగ సాగుకు ముందుకు వచ్చేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పంట సాగు అనంతరం మార్కెటింగ్ కోసం ముందుగానే ప్రణాళిక రూపొందించాలన్నారు. ఉపాధి హామీ కింద ఏడాదికి 200 ఎకరాలు మునగ సాగుకు లక్ష్యం కేటాయించడం జరగగా, దానిని చేరుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలను గుర్తించి షేడ్ నెట్స్, కలెక్షన్ సెంటర్స్ ఇవ్వాలన్నారు. మునగ సాగుపై క్షేత్రస్థాయిలో ప్రతి బుధవారం మండల అధికారులతో సమావేశం పెట్టుకొని మునగ సాగును ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి శైలజ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏడి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిపిఎం గంగాధర్, ఏపిడిలు, ఎఫ్.పి.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

# ఆఫీసర్ గా అజ్మీర రమేష్ నియామకం



హనుమకొండ **(కదిలించే వార్త) మే 24:** కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ అజ్మీరా రమేష్ ను నియమించినట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాలుగు యూనిట్లుగా 2000 మంది విద్యార్థినీ విద్యార్థులకు సమాజ సేవలో భాగస్వామ్యం చేసే విధంగా అవగాహన కల్పించి సేవా దృక్పథాన్ని అలవర్చుకునే విధంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ విధంగా విద్యార్థులను చైతన్యపరిచి విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింపజేసి సమాజ శ్రేయస్సు కోసం ప్రతి విద్యార్థినీ విద్యార్థులు దేశ భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా స్వశక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో అవగాహన కలిగింపజేసి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను రాష్ట్రంలోని ఎన్ఎస్-ఎస్ విభాగంలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తన వంతుగా సహచర అధ్యాపకుల ఆచరణీయమైన అంశాలను పరిగణంలోకి తీసుకుని ఆ దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్,డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్,డాక్టర్ ఫిరోజ్ పాషా, డాక్టర్ ఎస్ శ్రీదేవి, శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ కనకయ్య,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు మాలథియాన్ స్ప్రేయింగ్ :

### పర్యవేక్షించిన జిల్లా మలేరియా అధికారి ఓబులు



అనంతపురం, **(కదిలించే వార్త) మే 24:** జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి దేవి ఆదేశాల మేరకు దోమల నియంత్రణకు అన్ని ప్రభుత్వ వసతి గృహాల యందు మలాథియాన్ డబ్ల్యు. డి.పి 25% అనే మందును స్ప్రేయింగ్ చేయించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు జిల్లాలోని సబ్ యూనిట్ అధికారులందరిని ఆదేశించారు. ఇందులో భాగంగా ఈరోజు ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కార్యకర్తల శిక్షణా కేంద్రంలోని వసతి గృహమునందు అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య మరియు సూపర్వైజర్లు మాలథియాన్ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి స్వయంగా తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నియంత్రణలో మాలతీయాన్ సమర్థవంతంగా 6 నుండి 8 వారాలపాటు పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా కూడేరు మండలం బ్రాహ్మణపల్లి వద్ద గల ఎన్ సి సి శిక్షణా కేంద్రం నందు కూడా మలేరియా దోమ కాటు నుండి క్యాడేట్ల కు రక్షణ కల్పించుట కొరకు అన్ని విశ్రాంతి గదుల యందు మలేరియా దోమకాటు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ యశోదమ్మ,, సీనియర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లప్ప,అర్బన్ మలేరియా సభ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, సూపర్వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి పాల్గొన్నారు.

# ఇంకా కొందరు పోలీసులు వైసీపీ ముసుగు వేసుకుని పని చేస్తున్నారు

**నేటికీ టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదవుతున్నాయి**

**కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**

**జిల్లా మహానాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పార్టీ ఆదేశాలతో శ్రీరామ్ ధర్మవరం టికెట్ వదలుకున్నారన్న సునీత**





రాప్తాడు, **(కదిలించే వార్త) మే 24:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా.. ఇంకా కొంత మంది పోలీసులు వైసీపీ ముసుగు వేసుకుని పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీసత్యసాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు, ఎంపీ పార్థసారథి, జిల్లా టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ టీడీపీ అని.. ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు పరిటాల రవీంద్రకు కూడా రాజకీయంగా అవకాశం కల్పించింది ఎన్టీఆర్ అన్నారు. ఒకప్పుడు జిల్లాలో టీడీపీ జెండా పట్టుకోవాలంటే భయపడే రోజుల్లో పరిటాల రవి ముందు నిలబడ్డారన్నారు. ధర్మవరంలో బాంబుల సంస్కృతి ఉన్న సమయంలో కూడా పరిటాల రవి ఎదురొడ్డి నిలిచారన్నారు. ఐదేళ్ల పాటు ధర్మవరంలో పార్టీ కోసం పరిటాల శ్రీరామ్ ఎంతో కష్టపడి పని చేశారని.. కానీ అధిష్టానం సూచన మేరకు సీటు కూడా వదులుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిన్న మాట చెప్పగానే శ్రీరామ్ ఏమాత్రం ఆలోచించకుండా సీటు వదులుకున్నారన్నారు. పార్టీ కోసం మా కుటుంబం ఎంత కట్టుబడి ఉందో ఇది ?ఒక ఉదాహరణ అన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ రోజు మేము ఇక్కడ కూర్చున్నామంటే కార్యకర్తల వలనేనన్నారు. ఆ రోజు వైసీపీ నాయకులు చెప్పినట్టుగా టీడీపీ కార్యకర్తలను పోలీసులు ఇష్టానుసారంగా వేధించారన్నారు. ఒక్కొక్కరిపై 20 నుంచి 30 కేసులు పెట్టారన్నారు. అయితే ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇంకా టీడీపీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు పోలీసులు ఇంకా వైసీపీ ముసుగు వేసుకుని కార్యకర్తలపై కేసులు పెడుతున్నారన్నారు. అందుకే ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టి తీసుకెళ్దామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా చాలమందికి ఎలాంటి పనులు జరగడం లేదని.. రెవెన్యూ విషయాల్లో న్యాయం చేయలేదన్నారు. దీనిపై కూడా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు ఇలా అన్నీ కార్యకర్తలకు అందాల్సిన అవసరం ఉందని.. వారికి ఇవి అందించాల్సిన బాధ్యత మనపై ఉందని సునీత అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. మరోవైపు జిల్లా మహానాడులో రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం, చెన్నేకొత్తపల్లిలో హార్టీ కల్చర్ హబ్ ఏర్పాటు, జాకీ పరిశ్రమ స్థానంలో మరో గార్మెంట్ పరిశ్రమ, మరువవంకలకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు, ఈ ఏడాది రైతులకు సబ్సిడీపై 5వేరుసెనగ బస్తాలు ఇవ్వడం వంటివి జిల్లా నుంచి తీర్మాణాలు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపణలు చేస్తున్నవారి చెంప పగిలేలా వచ్చే నెల నుంచి అన్నదాత సుఖీ భవ, అమ్మకు వందనం అమలు చేస్తున్నారని.. ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటాయని స్పష్టం చేశారు.

# రక్త పోటు ను నియంత్రించుకోవాలి :

### జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డా.జి. నారాయణస్వామి




అనంతపురం,**(కదిలించే వార్త) మే 24:** ప్రపంచ రక్తపోటు అవగాహన మాసోత్సవం పురస్కరించుకొని శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి ఆదేశాల మేరకు జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డా. జి. నారాయణస్వామి . రైల్వే స్టేషన్ లో అధిక రక్తపోటు, పొగాకు నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనిషిని నిశ్శబ్దంగా దెబ్బతీసేది అధిక రక్త పోటూ అని తెలియజేశారు. అధిక రక్తపోటును సైలెంట్ కిల్లర్ గా మనిషి జీవితాన్ని దెబ్బ తీస్తుందని . ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా చెకప్ లు రక్తపోటు స్క్రీనింగ్ చాలా ముఖ్యమైనవనీ తెలియజేయడమైనది. ఆరోగ్యంగానే ఉన్నామని భావించి చెకప్ లను విస్మరిస్తే ఒక్కోసారి తీవ్రమైన అనారోగ్య పరిస్థితిలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలియజేశారు. అధిక రక్తపోటు కారణంగా గుండె పోటు, పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని తెలియజేశారు. హై బీపీ సమస్యలను తేలికగా తీసుకోకూడదనీ ఇది దీర్ఘకాలిక వ్యాధి సరైన ఆహారం ఆరోగ్యకరమైన జీవనశైలి తగిన మందుల సహాయంతో హై బీపీ సమస్యను తగ్గించుకోవచ్చు. రక్తపోటు పెరగడం వల్ల మెదడులోని నరాలపై ఒత్తిడి పెరుగుతుంది దీనివల్ల తలనొప్పి వస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట అది అధిక రక్త పోటుకు సంకేతం కావచ్చు. శరీరంలో బీపీ పెరిగితే సాధారణం కంటే గుండె ఎక్కువగా పని చేస్తుంది దీని వల్ల శ్వాస ఆడక పోవడం జరుగుతుంది. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవడం సంతృప్త కొవ్వులు తక్కువగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలి. శారీరక శ్రమ పెంచుకోవడం తగినంత ఒత్తిడి తగ్గించుకోవడం, ధూమపానం మద్యపానం మానేయడం వంటివి చేయాలి.బీడీ సిగరెట్ గుట్కా పాన్, కైని, జర్దా వాటికీ దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ మార్పులు సాధారణ రక్తపోటు ట్రాకింగ్ తో కలిపి ప్రాణాంతక ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించ గలవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి. జిల్లా ఎపిడమాలిస్ట్ డా సి సురేంద్ర రెడ్డి రైల్వే చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ దామోదర్ మూర్తి జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్. బి. శ్రీరాములు, ప్రేమ్ బాబు, పోలీస్ శాఖ అధికారులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 26వ తేదీన తాడిపత్రిలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**తాడిపత్రి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, **(కదిలించే వార్త) మే 24:** ఈనెల 26వ తేదీన సోమవారం తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు

# - 2025 జిల్లా అబ్జర్వర్ కి ఘన స్వాగతం



అనంతపురం, **(కదిలించే వార్త) మే 24:** యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025 జిల్లా అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్, ఐ.ఏ.ఎస్ (సెక్రెటరీ టు గవర్నమెంట్, సోషల్ వెల్ఫేర్ శాఖ) జిల్లాకు చేరుకున్నారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో జిల్లా అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్, ఐ.ఏ.ఎస్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు.

# కట్టె కాలే వరకు పచ్చ కండువా మెడలోనే ఉంటుంది

**ఆ రోజు పరిటాల రవీంద్రకు ఎన్టీఆర్ ఆ కండువా వేశారు**

**నాకు నందమూరి బాలక్రిష్ణ.. పచ్చ కండువా వేశారు**

**జిల్లా మినీ మహానాడులో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**



రాప్తాడు,**(కదిలించే వార్త) మే 24:** కట్టె కాలే వరకు పచ్చ కండువా నా మెడలోనే ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీసత్యసాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో సహచర టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీ పార్థసారథితో కలసి పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణకు పద్మభూషన్ అవార్డు వచ్చిన నేపథ్యంలో అభినందనలు తెలుపుతూ పెట్టిన తీర్మాణం బలపరిచే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. నందమూరి కుటుంబానికి మన జిల్లాకు విడదీయరాని బంధం ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాలు ఉన్నప్పటికీ ఆరోజు ఎన్టీఆర్ హిందూపురం నియోజకవర్గాన్నే ఎంచుకున్నారన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని ముందుకు నడిపించేందుకు ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. అదే విధంగా రాజకీయంగా ఇక్కడున్న ఇబ్బందుల్ని తొలగించి.. ప్రజలకు సమస్యల్ని దూరం చేశారన్నారు. అదే విధంగా నందమూరి బాలక్రిష్ణ కూడా హిందూపురం నియోజకవర్గాన్నే ఎంచుకుని వరుసగా మూడు సార్లు విజయం సాధించారన్నారు. ఆయనకు ఇప్పుడు అవార్డు, రివార్డులు రాగానే పొంగిపోలేదని.. మనం చూపించే ప్రేమాభిమానాలే ఆయనకు గొప్పగా ఉంటాయన్నారు. పరిటాల రవికి ఆ రోజు ఎన్టీఆర్ ఏ విధంగా పచ్చ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారో.. అలాగే నాకు కూడా బాలక్రిష్ణ మొట్టమొదటి సారి కండువా వేశారన్నారు. పరిటాల రవి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన ఆశయాలు నాకు ఏవిధంగా వారసత్వంగా వచ్చాయో.. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నందమూరి కుటుంబం నుంచి అదే వారసత్వంగా వచ్చాయన్నారు. చివరి వరకు ఈ కండువా నా మెడలోనే ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.



# పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మంద శ్రీకాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి,**

**రాష్ట్రంలో 12, ప్రభుత్వ ఇంటర్మీడియట్ గురుకులాల**

**మూసివేత ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి.**




హనుమకొండ **(కదిలించే వార్త) మే 24 :** తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ వెల్ఫేర్ ఇంటర్మీడియట్ గురుకులాల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని మానవీయ శాస్త్ర భవనంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ వెల్ఫేర్ గురుకులాలను ప్రభుత్వం గురుకులల కార్యదర్శి విద్యార్థులు లేరు అనే సాకుతో 12 గురుకులాలను వివిధ జిల్లాలలో మూసి వేసేందుకు సిద్ధ మవుతున్నారన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులు డబ్బులు కట్టి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకోలేక ప్రభుత్వ గురుకులాలలో ఇంటర్మీడియట్ చదువుతుంటే ప్రభుత్వం అధికారులు కుట్ర పన్ని రాష్ట్రంలో 12 గురుకులాలను మూసి వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ గురుకులలను మూసివేస్తే పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు విద్యకు దూరమవుతారన్నారు వారు డబ్బులు కట్టి ప్రైవేట్ కార్పొరేటు జూనియర్ కళాశాలలో చదివే స్తోమత లేదన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు పురుషోత్తం, సాయి, కిరణ్ ,అఖిల్ నాగ్ జగదీష్, మంగీలాల్ , అనిల్, నవీన్, కన్నారావు, నరేష్, వేణు, ప్రణయ్, అజయ్, నరేష్ పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఈటివి ప్రతినిధి లక్ష్మి ప్రసాద్ ని శాలువాతో సత్కరించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, **(కదిలించే వార్త) మే 24 :** ఉమ్మడి అనంతపురం జిల్లా ఈటీవీ సీనియర్ చీఫ్ రిపోర్టర్, ఆర్ లక్ష్మీ ప్రసాద్ కు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బయోడైవర్సిటీ గ్రీన్ జర్నలిస్ట్ అవార్డును ప్రధానం చేసింది. ఈ మధ్య విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లక్ష్మి ప్రసాద్ అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు.

# మినీ మహానాడు విజయవంతం





శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, **(కదిలించే వార్త) మే 24 :** పుట్టపర్తి మామిళ్లకుంట క్రాస్ వద్ద సత్య సాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి.

# కొనుగోలు కేంద్రాల్లోగన్ని బ్యాగుల కొరత



ఆత్మకూర్ /**(కదిలించే వార్త) మే 24 :** ఆరుగాలం కష్టించి పంట సాగు చేసి రైతులకు అధికారుల సహకారం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఆత్మకూర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత వేధిస్తోంది. కొనుగోలు ప్రారంభించినప్పుడు వచ్చిన బ్యాగులు తప్ప తిరిగి నేటి వరకు ఒక బస్తా కూడా రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు లేక రైతులు ధాన్యం రాశులు కుప్పలుగా పోసుకొని ఎదురుచూస్తున్నారు. ఐకెపి కేంద్రంలో నిర్వాహకులకు విన్నవించిన స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గన్ని బ్యాగులు అందించాలని రైతులు కోరుతున్నారు.

# పులివెందులలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు

## హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీ దిగ్విజయం

### హిందూ ఐక్యవేదిక తరుపున ప్రత్యేక ధన్యవాదాలు



పులివెందుల అర్బన్: **(కదిలించే వార్త) మే 24:** మే 22 గురువారం రోజు హనుమాన్ జన్మదినం సందర్భంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ దగ్గర ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పాతబస్టాండ్ వరకు జరిగిన హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీని దిగ్విజయంగా అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన పోలీస్ శాఖ వారికి, మీడియా సహోదరులకు, పులివెందుల మున్సిపల్ అధికారులకు,సిబ్బందికి, వస్తువురూపంలో,ధనరూపంలో హనుమాన్ శోభాయాత్రకు సహకరించిన దాతలకు, వేలాదిగా తరలివచ్చిన హిందూబంధువులందరికీ హిందూ ఐక్యవేదిక తరపున వాసుదేవ రెడ్డి, సగాల బద్రినాథ్, సర్వేశ్వర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఆ స్వామివారి ఆశీస్సులు మనందరి పైన ఉండాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వచ్చే మహానాడు కల్లా ..

## వైఎస్ఆర్సిపి పార్టీ ఖాళీ అవ్వడం ఖాయం

### పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల అర్బన్**(కదిలించే వార్త) మే 24:** మళ్లీ వచ్చే మహానాడు కల్లా వైసిపి పార్టీ ఖాళీ అవడం ఖాయమని, కడప మహానగరంలో మహానాడు కార్యక్రమాల పర్యటనలో పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మీద కేసులు అన్ని విచారణకు వస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగన్ పోటికె అనర్హుడు అవుతాడని, గాలి జనార్ధన్ రెడ్డి లాగా జగన్ కూడా త్వరలోనే జైలుకు వెళ్తాడని, లిక్కర్ కేసులో జగన్, వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయంఅని,మహానాడు పండుగ కోసం తెలుగు వారందరూ ఎదురుచూస్తున్నారు.మహానాడుకు కడపజిల్లాసర్వాంగ సుందరంగా ముస్తాబైందని, మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం మహానాడు పండుగ వచ్చే ప్రజలందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మహానాడుతో వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైంది అందుకె కరోన అని చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఏది ఏమైనా మహానాడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల బీమా

## : జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు



వరదయ్యపాలెం**(కదిలించే వార్త) మే 24:** తిరుపతి జిల్లా సత్యవేదు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తడ శ్రీనివాసులు ఆధ్వర్యంలోజనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం.వరదయ్యపాలెం మండలం నందు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సత్యవే నియోజవర్గం లో సభ్యత్వ నమోదు చేపట్టి నట్లు తెలి పారు జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మరియు పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు వాళ్ళ కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తుంది క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు.ఈ అవకాశాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవా లన్నారు.పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నా రు.ఏపార్టీలో లేని విధంగా రూ.5 లక్ష ల బీమా,50వేల మెడికల్ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అంది స్తుందన్నారు. కావున జనసేన కార్యకర్తలు సభ్యత్వ చేసుకుంటూ అందరి దగ్గర చేపిస్తూ పార్టీని బలోపేతం చేసేదిగా అందరూ కలిసి ముందుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి విజయ్ కుమార్, వెల్లూరు చిరంజీవి, శ్రీధర్,రెడ్డి శేఖర్, దొడ్డి శేఖర్, శిరీష, జనార్ధన్, లోహిత్, శ్రీను, దమ్ము, సాయి, హరి, హేమభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన

## దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు.



వరదయ్యపాలెం**(కదిలించే వార్త) మే 24:** తాడేపల్లి గూడెం కు చెందిన ఆంధ్రప్రదేశ్ టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి ని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ గుత్తి త్యాగరాజు, స్వామి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలిపారు.అభ్యుదయ దేవాంగ సేవా సంఘం ప్రతినిధులు మన్నెముద్దు శ్రీనివాసులు, ఏకాంబరేశ్వరరావులు చైర్మన్ స్వామి కి తిరుమల శ్రీవారి ప్రసాదం, సూళ్లూరుపేట చెంగాలమ్మ ప్రసాదం, రాకెట్ మెమంటో ను జ్ఞాపికగా అందించారు.ఈ సందర్భంగా కన్వీనర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ ఆకాశం స్వామి కి రెండవ సారి టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కి,ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదములు తెలిపారు.ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకుని రాష్ట్రము లోని టైలర్ ల సంక్షేమము మరియు అభివృద్ధికి ఆకాశం స్వామి కృషి చేసి, ప్రభుత్వ మన్ననలు, ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## విద్య అనేది భవిష్యత్తుకు పునాది లాంటిది

### -కడప ఎంపీ అవినాష్ రెడ్డి



వేంపల్లె**(కదిలించే వార్త) మే 24:**విద్య అనేది భవిష్యత్తుకు పునాది లాంటిదని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం వేంపల్లె పట్టణంలోని మధురెడ్డి కళ్యాణ మండపంలో అట్టహాసంగా సంశిద్ధ్ సతీష్ రెడ్డి పాఠశాలలో టాటా కంపెనీ వారు క్లాస్ ఎడ్జ్ ఇంప్రింట్స్ సంస్థతో భాగస్వామ్యం జరుపుకుంటూ సంశిద్ధ్ సతీష్ రెడ్డి పాఠశాల పాఠశాల ఫౌండర్ ఛైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం డిజిటల్ మరియు వ్యక్తిగతీకృత విద్యా పరిష్కారాలను పరిచయం చేస్తూ నూతన కోర్సులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కోర్సులను ప్రారభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య అనేది ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడ విద్యార్థులకు నచ్చిన విధంగా విద్య పట్ల ప్రోత్సహం అనేది ఇస్తే గొప్పవారు అవుతారన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకత లాంటి విద్య అనేది ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చున్నారు.2009లో ఏర్పాటు చేసిన సంసిద్ధ్ గ్రూపు అనేక రాష్ట్రాల్లో పాఠశాలలను నెలకొల్పడం జరిగిందని చెప్పారు. సంసిద్ధ్ పాఠశాల గ్రూపు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి కూడ విద్యను అందించాలనే ఉద్దేశంతో వేంపల్లెలో సంసిద్ధ్ సతీష్ రెడ్డి పేరుతో పాఠశాలను నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు.సంసిద్ధ్ గ్రూప్ ఆఫ్ పాఠశాలలకు టాటా క్లాస్ ఎడ్జ్ సహకారం ఇచ్చిందన్నారు. టాటా క్లాస్ఎడ్జ్ అనేది విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం పెంపోందించేందుకు ఒక మైలు రాయిని సూచిస్తుందన్నారు.విద్యార్థులకు మంచి నాణ్యత గల విద్యను అందించేందుకు పాఠశాల సిబ్బంది కృషి చేయాలన్నారు.విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరాలంటే వారికి ఇష్టం ఉన్న కోర్సుల్లో చదివించాలని ఎంపీ సూచించారు.విద్యార్థులు స్పోర్ట్స్,మ్యుజిషియన్,సివిల్స్ ఇలా తమకు ఇష్టమైన వాటిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంసిద్ధ్ పాఠశాల గ్రూపు ఛైర్మన్ వాసా శ్రీనివాసరావు, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు,రీజనల్ కోఆర్డినేటర్ అంజాద్ బాషా, స్కూల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీలు తుషార్ నాగిరెడ్డి,రోహన్ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ పరిమళ,చైతన్య తో పాటు వైసీపీ నేతలు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

### తూతూ మంత్రంగా దాడులు





పులివెందుల అర్బన్: **(కదిలించే వార్త) మే 24:**పులివెందుల పట్టణం దుకాణాలలో, హొటల్లు, చిరు వ్యాపారులు, ఫ్రూట్స్ మార్కెట్లో ఎక్కడబడితే అక్కడ ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినప్పటికీ పట్టణంలో ఎక్కడ చూసినా ప్రజల చేతుల్లో ప్లాస్టిక్ కవర్లు ప దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులు వాడాలని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను భేఖతార్ చేస్తూ విచ్చలవిడిగా కవర్లను అమ్ముతున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల వాతావరణం లో కాలుష్య ఏర్పడుతుంది అయినప్పటికీ ప్లాస్టిక్ కవర్ను నిషేధించే నాధుడే కరువయ్యారు. మున్సిపల్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా దాడులు నిర్వహిస్తారే తప్ప పూర్తిగా నిషేధించేందుకు చర్యలు లేవని చెప్పవచ్చు. హొటల్లో భోజనాలు పార్సల్ కట్టించేటప్పుడు కాలుతున్న అన్నాన్నిప్లాస్టిక్ కవర్ వేసి కట్టడంతో భోజనం ఉన్న ఆ ప్లాస్టిక్ కరిగి ఆ కలరు అన్నాన్ని కూడా అవుతున్న మాకేం సంబంధం అన్నట్ల హొటల్ యజమానులు ప్రవర్తిస్తున్నారు. ఇడ్లీ తయారు చేసేటప్పుడు గుడ్డ పై ఇడ్లీ వేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్ పై ఇడ్లీ లు వేసి ఉడికిస్తున్నారు. అలా చేయడంవల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఎంతో ఉంది. మరి పార్సల్ కట్టించుకొని ఆ పార్శల్లో భోజనం తిన్న తర్వాత మిగిలిన అన్నాన్ని అలానే పారవేయడం వలన ఆ అన్నాన్ని ఆవులు ప్లాస్టిక్ కవర్ తో సహా తిని చాలా ఆవులు మరణించడం జరిగింది. మరికొన్ని ఆవులు తిన్న ప్లాస్టిక్ కవర్ అరుగకా ముక్కుల ద్వారా వ్యర్థమంతా కారుతూ దుర్వాసనలు వస్తున్నాయి. మరి చిరు వ్యాపారులైతే కాలుతూ ఉన్నవి పార్సల్ కట్టడంతో ఆ పేపర్ కరిగి తినుబండారులకు అవుతుండడంతో అవి తిన్న ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వము నిషేధించిన కవర్లు దుకాణాలలో గోధుమపిండి, చక్కర, కంది బేడలు, బెల్లం, చింతపండు, తదితర వస్తువులను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసి వారాల తరబడి అలానే ఉంచుతున్నారు. ప్లాస్టిక్ లో ఉన్న కెమికల్స్ అందులో చేరి రోగాల బారిన పడే అవకాశం చాలా ఉంది ఓ పక్క ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధించమని అధికారులకు జీవోలో ఆదేశించినప్పటికీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణములో ప్లాస్టిక్ కవర్ లేకుండా చేసి ప్లాస్టిక్ రహిత పులివెందుల గా నిలపాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని ఇందుకు కూడా ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని చెప్పుకోవచ్చు.

### ప్లాస్టిక్ కవర్ల పై మున్సిపల్ చైర్మన్ వివరణ కోరగ

పట్టణములో దాదాపు 70% పైన ప్లాస్టిక్ నివారించడం జరిగిందని కవర్లు అమ్ముతున్న దుకాణాలపై గతంలో దాడులు నిర్వహించి జరిమానా కూడా విధించడం జరిగిందన్నారు. తొందర్లో పులివెందులలో ప్లాస్టిక్ కవర్ కనపడకుండా చూస్తామన్నారు. గతంలో ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇందుకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించాలన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

## విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి.





పరకాల **(కదిలించే వార్త) మే 24:** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం నందు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన కొరకు 20.05.2025 నుండి 24.05.2025 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వారి పాఠశాలలో అమలుపరిచి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచాలని కోరారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్య ను విద్యార్థులకు అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్థాయి వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా గ్రామాల్లో ఉన్న వివో సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచాలని బడి బాట కార్యక్రమం నందు పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయుచున్న పథకాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించాలని, పాఠశాలలో అమలు చేయుచున్న ఎండిఎం, యూనిఫార్మ్, ఉచిత నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాల పంపిణీ గురించి వివరించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి

## అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



పరకాల **(కదిలించే వార్త) మే 24:** పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెలతమని, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాతమని, పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల, నడికూడా మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ కమిటీ సమన్వయకమిటి సభ్యుడు చిన్నల గొనాద్, మంద రాంచెందర్, బొచ్చు చెందర్, చందుపట్ల రాఘవరెడ్డి, పంచగిరి జయమ్మ, మార్క రఘుపతి గౌడ్, పసుల రమేష్, మడికొండ సంపత్ కుమార్, మాజీ జెడ్పిటిసి పాడి కల్పన దేవి ప్రతాపరెడ్డి, దుబాసి వెంకట స్వామి, అనిల్, పోరండ్ల వేణు, ఒంటెరు శ్రవణ్, మంద నాగరాజు, దార్న వేణుగోపాల్, గడ్డం శివ, లక్కమ్ వసంత, బొమ్మకంటి చంద్రమోగిలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల బీమా:

### జనసేనపార్టీ సీనియర్ నేత ప్రసాద్



పులివెందుల అర్బన్: **(కదిలించే వార్త) మే 24:** పులివెందుల నియోజకవర్గం లో జనసేనపార్టీ సీనియర్ నేత డి యస్ పి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీఅధ్యక్షులు ,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పులివెందుల లో జనసేనపార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మరియు పార్టీ కోసం కష్టపడుతున్నాకార్యకర్తలకు,వారి కుటుంబ సబ్యులకు భరోసా కల్పించడానికి ,సభ్యత్వ నమోదు కార్యక్రమంఎంతోగానోదోహదపడుతుంది. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా,50 వేలా మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు.జనసేనపార్టీ సభ్యత్వం చేపించు కొన్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, విరమహిళలు ఈ కిట్లని తీసుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలోయువరాజ్,మనోజ్,బాబావల్లి,ఫరూక్,ఉమర్,కులయప్ప,షరీఫ్ పాల్గొన్నారు.

## 28 నుంచి నూజివీడు క్యాంపస్ లో పత్రాలు పరిశీలన



వేంపల్లె **(కదిలించే వార్త) మే 24:** ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు క్యాంపస్ లో ఈనెల 28 నుంచి 31 వరకు ప్రత్యేక కేటగిరీ విద్యార్థులకు సర్టిఫికెట్లు పరిశీలన చేపట్టుతున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, అడ్మినిస్ట్రేషన్ కన్వీనర్ అమరేంద్ర కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేటగిరీల కింద ప్రతి రోజు సర్టిఫికెట్లును ధృవీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఏదైనా ప్రత్యేక కేటగిరికి అప్లై చేయడం మర్చిపోయిన విద్యార్థులు కూడా ధృవీకరణకు హాజరయ్యే అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. విద్యార్థులు తమకు కేటాయించిన తేదిన ఆయా ప్రత్యేక కేటగిరికి చెందిన సర్టిఫికెట్లును తీసుకొని ధృవీకరణకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. 28వ తేదిన సిఎపి కింద 153 మంది, స్పోర్ట్స్ కింద 320 మంది విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 29న సిఎపి కింద 117, బిఎస్ జి కింద 247, ఎన్ సిసి కింద 341, స్పోర్ట్స్ కింద 245 మంది విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేయగా 30 వ తేదిన ఎన్ సిసి కింద 452, స్పోర్ట్స్ కింద 467 మంది సర్టిఫికెట్లు, 31 వ తేదిన ఎన్ సిసి కింద 661 మంది విద్యార్థులు సర్టిఫికెట్లును పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. 2103 మంది విద్యార్థులు ప్రత్యేక కేటగిరీ కింద ట్రిపుల్ ఐటీ సీట్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని వారి సర్టిఫికెట్లును నాలుగు రోజుల పాటు సర్టిఫికెట్లు పరిశీలన చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు.

## తెలుగుదేశం పార్టీ 43వ మహానాడు

## 3రోజుల కార్యక్రమం విజయవంతం చేయండి

### టిడిపి నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



కడప **(కదిలించే వార్త) మే 24:** మా ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీ రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి ఆధ్వర్యంలో కడపలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 43వ మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని తిరుమల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ శనివారం కడప నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి కి కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప గారి మాదవి రెడ్డి కి ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాలు అందజేసి వారికి అంత శుభాలు కలగాలని మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల మే 27, 28, 29 కడపలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త, ప్రతి ఒక్క నాయకుడు ,ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలన్నీ కడప నియోజకవర్గ నుండి లక్షలాదిగా తరలివచ్చి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన ఉన్మాదినీ ఉరి తీయాలి

### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్




కడప **(కదిలించే వార్త) మే 24:** జమ్మలమడుగు మండలం కంబాలదిన్నె గ్రామంలో మూడేళ్ల చిన్నారిపై లైంగికంగా దాడికి పాల్పడిన ఉన్మాది మోరగుడికి చెందిన రహమతుల్లా ని వెంటనే ఉరి తీసి చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్,అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని ఓం శాంతి నగర్ రోడ్ నెంబర్ 8 లో గల రోడ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై, మొరగుడికి చెందిన రహమతుల్లా అనే మానవ మృగం అత్యాచారం చేయడం సిగ్గుచేటని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం చట్టాలు ఏర్పాటు చేస్తున్నా కూడా ఇలాంటి మానవ మృగాలు రెచ్చిపోతుంటే ఆడపిల్లలు బయటికి రావాలంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ కూడా బాలిక ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి బాదుడిపై కఠినంగా ఉరి తీసేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.వెంటనే బాలికపై అత్యాచారం చేసిన ఉన్మాది రహమతుల్లా ని వెంటనే ఉరి తీసి, ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని లేకుంటే అఖిల భారత అగ్రగామి మహిళా సమితి ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. చిన్నారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, హరిత పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం కొరకు ఆరోగ్య మాత చర్చిలో ప్రార్ధనలు కొండ సుబ్బయ్య



కడప (కదిలించే వార్త) మే 24: మే 27, 28, 29వ తేదీ ల లో కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పబ్బాపురం నందు మహానాడు కార్యక్రము నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకం జరగకుండా ఉండాలని శనివారం ఉదయం నా రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఆరోగ్య మాత చర్చి నందు పాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 43 సంవత్సరాల తర్వాత కడప జిల్లా నందు మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కార్యక్రమము విజయవంతం కొరకు మొదటిగా పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయము లో రెండో దశగా అమీన్ పీర్ దర్గాలో శనివారం మేరీ మాత చర్చి నందు ప్రార్థన నిర్వహిస్తున్నామని కావున ఈ కార్యక్రమముకు తెలుగుదేశం పార్టీ అభిమానులు నందమూరి భిమానులు కలిసి వచ్చి విజయవంతం చేయాలని మన కడప జిల్లా పేరును నలుమూల మన తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా మారుమూగేవిధంగా అందరం కలిసికట్టుగా చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నోటి ద్వారా శభాష్ కడప ద గ్రేట్ పుత్త ఫ్యామిలీ అనే విధంగా మనమందరం పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరీముల్లా, సిస్టర్ సరీనా, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు



కడప (కదిలించే వార్త) మే 24: వైఎస్సార్ కడప జిల్లా, జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం, ఏ.కంబలదిన్నె గ్రామంలో ఒక మూర?పు కామాంధుడు 3 ఏళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన దారుణ ఘటనపై శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఒక ప్రకటనలో తీవ్రంగా స్పందించారు. ఇలాంటి పాశవిక చర్యలు మన సమాజాన్ని కలచివేస్తున్నాయని, చిన్నారులపై ఇలాంటి నరమృగాలు చేస్తున్న అఘాయిత్యాలను తక్షణమే ఖండించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. బాధిత చిన్నారికి న్యాయం జరగాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాల్సిందిగా ప్రభుత్వం మరియు పోలీసు శాఖను ఆమె డిమాండ్ చేశారు. అలానే ఇలాంటి ఘోర ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరించాలని, చట్టం మరియు న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిందితుని కఠినంగా శిక్షించాలి...

### ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్...




కడప(కదిలించే వార్త) మే 24:అభం శుభం తెలియని బాలికను అత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని రెవల్ స్టడీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు, అనంతరం కడప నగరంలోని స్థానిక నారాయణ జూనియర్ కాలేజి వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ మైలవరం మండలం ఏ కంబాలదిన్నె గ్రామానికి వివాహానికి వచ్చిన అమృత నగర్ కు చెందిన ఇద్దరు దంపతుల మూడేళ్ల వారి కుమార్తెతో వివాహానికి హాజరయ్యారు. పాప ఆడుకునే సమయంలో కంబాలదిన్నె కు చెందిన నిందితుడు అభం శుభం తెలియని వచ్చిరాని మాటలతో ఏమి తెలియని చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం చాలా బాధాకరమని జీర్ణించుకోలేని విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆవేదన వెలకట్టలేని ధని వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని అన్యాయం జరిగిన ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోని వారికి న్యాయం చేయాలని వారు తెలియజేశారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు సమాజంలో జరుగుతున్న రకరకాల సంఘటనలను పరిగణలోకి తీసుకొని పిల్లల పట్ల పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలని వారన్నారు, బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన నిందితుని కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు హరి, గురు, సందీప్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో అధికార దుర్వినియోగం

### వైసిపి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి



కడప (కదిలించే వార్త) మే 24: తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి అధికార దుర్విని యోగానికి పాల్పడుతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ రెడ్డి ఆరోపించారు. శనివారం వైసీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు పెరుగుతున్నా యన్నారు. అధికారులు కూడా కరోనా గైడ్ లైన్స్ కూడా ఇచ్చారని అన్నారు. నిన్న కడపలోని ఒక కేసు నమోదు అయ్యిందన్నారు. దాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని అన్నారు. సూపరింటెండెంట్ కరోనా ఉందని చెప్పిన గంటలోనే కరోనా లేదని మభ్యపెట్టే చర్యలకు దిగారని అన్నారు. మహానాడు ఏర్పాట్లలో అధికారులే మొత్తం ఏర్పాట్లు చేస్తున్నారు. కార్పొరేషన్, పంచాయతీ నిధులను కూడా మహానాడుకు వాడుకుంటున్నారన్నారు. మీరు ఏమి చేశారని రాయలసీమలో మీరు మహానాడు నిర్వహిస్తున్నారని అన్నారు. కరోనా దృష్ట్యా ఈ మహానాడు కార్యక్రమాన్ని వాయిదా వేసుకొని, ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పులి సునీల్ కుమార్, నిత్యానంద రెడ్డి, పాక సురేష్, దాసరి శివ, షఫీ, శ్రీరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఆత్మకూరు,/ (కదిలించే వార్త) మే 24: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు ఈ మేరకు విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అతిపెద్ద శివాజీ విగ్రహం ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,పరికరాల వాసు, ఏరుకొండ రవీందర్ గౌడ్, రేవూరి జయపాల్ రెడ్డి యూత్ నాయకులు మాదాసి శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రగూడెంలో రోడ్డు ప్రమాదం...లారీ ఢీకొని వ్యక్తి మృతి



నల్లబెల్లి (కదిలించే వార్త) మే 24: లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ శివారులో హైవేపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వల్లేనరసయ్య పల్లి నుంచి రుద్రగూడెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనంపై బూస కుమారస్వామి, పెండ్లి రాజు అను ఇద్దరు వ్యక్తులు వెళ్తుండగా మల్లంపల్లి నుండి నర్సంపేటకు వైపు వెళు తున్న లారీని మూలమలుపులో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో దామెర మండలం సీతారాంపురానికి చెందిన బూస కుమారస్వామి తండ్రి సమ్మయ్య వయసు 40 అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పెండ్లి రాజుకు తీవ్ర గాయాలు అవడంతో స్థానిక ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన రాజును ఆసుపత్రికి తరలించామంటూ ఇంచార్జ్ ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# రెండు రోజుల్లో పిచ్చమ్మకు న్యాయం చేయకపోతే చలో మహానాడు..




కడప (కదిలించే వార్త) మే 24: దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కు న్యాయం చేయడంలో వివక్షపూరిత నిర్లక్ష్యం వహించి కాల్ మనీ దందాకు అండగా నిలిచిన రిమ్స్ సిఐ, ఎస్ఐల ను సస్పెండ్ చేయాలి. రిమ్స్ సిఐ సీతారామిరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. నకిలీ పత్రాలు సృష్టించి పిచ్చమ్మ ఇల్లు కూల్చివేతకు కారకులైన వారందరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలి. పేద దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మ పై దాడిచేసి ఇంటిని జెసిబి తో కూల్చినటువంటి కాల్ మనీ అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలని, అడుగడుగునా దౌర్జన్యకారులకు అండగా నిలిచి పిచ్చమ్మ కు అన్యాయం చేసిన రిమ్స్ సీఐ, ఎస్సై లను సస్పెండ్ చేయాలని, రెండు రోజుల్లో పిచ్చమ్మకు న్యాయం చేయకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో చలో మహానాడు కార్యక్రమం చేపడుతామని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. శనివారం సిపిఐ నగర కార్యాలయంలో పిచ్చమ్మ కొడుకు వెంకటసుబ్బయ్యతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ కడప నగరం,15 వ డివిజన్ పరిధిలో ఉన్న శివానందపురం లో 5 సెంట్ల స్థలంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పెరాలసిస్ పేషెంట్ కూతురుతో కలిసి జీవిస్తున్న వృద్ధురాలు పిచ్చమ్మ కు నాలుగు లక్షల అప్పు ఇచ్చి మొత్తం ఐదు సెంట్ల స్థలం ఆస్తి కాజేయడానికి కుట్రపన్ని న బాల గురవయ్య కుటుంబం మరి కొంత మందితో కలిసి గృహ విక్రయ ఫేక్ డాక్యుమెంట్ క్రియేట్ చేసి అక్రమంగా ఇంటి ,నీటి పన్నులు, కరెంటు బిల్లు లలో పేర్లు మార్చుకొని అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఈనెల 18వ తేదీన ఆదివారం మిట్ట మధ్యాహ్నం పిచ్చమ్మ పై దాడి చేసిన దుర్మార్గులు ఇంట్లో ఉన్న ఆధార్ కార్డు తో సహా అన్ని పత్రాలు, అన్ని సామాన్లు వస్తువులను ఏపీ 39 యూకే 6213 టాటా లగేజ్ ఆటోలో తరలించుకుని వెళ్లి కాజేశారన్నారు. ఇంటికి బీగం వేసి పిచ్చమ్మ ను బలవంతంగా కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి కడప దాటినాక చంపడానికి ప్రయత్నించి, తదనంతరం ఓబులవారిపల్లెలో వదిలి పెట్టారన్నారు. జరిగిన అన్యాయంపై 19న సోమవారం కుమారుడు తో కలిసి కడపకు వచ్చి ఎస్పి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసి రిమ్స్ పోలీస్ స్టేషన్ కి వెళితే సీఐ సీతారామరెడ్డి, ఎస్ఐ చంద్రబోస్ లు వాళ్ల దగ్గర అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి, మీ మీ దగ్గర ఏమైనా డాక్యుమెంట్లు ఉంటే తీసుకొని రా పో%శీ%డి.. అంటూ పండు ముసలావిడ,వారి అమాయకపు కొడుకు పట్ల వివక్షపూరితమైనటువంటి, మానవత్వం మంటగలిపే నిర్లక్ష్య పూరిత చేష్టలకు సిఐ, ఎస్ఐ లు తెగబడటం దారుణమన్నారు. పిచ్చమ్మ ఫిర్యాదు విచారణ దశలో ఉండగానే బుధవారం 21వ తేదీన ఉదయం ఎనిమిది గంటల సమయంలో పిచ్చమ్మ పై మరోసారి కాల్ మనీ దందా దారులు దాడి చేసి జెసిబి తో దాదాపు 10 లక్షలు విలువ చేసి ఇంటి బిల్డింగును నిర్దాక్షణ్యంగా కూల్చి నేలమట్టం చేయడం అమానవీయ ఘటనన్నారు. ఆదివారం నుండి బుధవారం వరకు నాలుగు రోజులపాటు జరిగిన ఈ అమానుష ఘటనల పట్ల వృద్ధురాలు పిచ్చమ్మ మానసిక ఆవేదన వర్ణనాతీతమన్నారు. రెండు వైపులా న్యాయ విచారణ చేపట్టకుండా, ఏకపక్షంగా కేవలం అక్రమార్కులకు అండగా రిమ్స్ సిఐ,ఎస్ఐలు ఉండటం వల్లే పేద దళిత కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మారిందన్నారు. కాల్ మనీ దందా కాజేసిన వారి ఇంట్లో సామాన్లు, వస్తువులను ఇప్పించండి అంటే రిమ్స్ పోలీసుల స్పందన కరువైందన్నారు. కాల్ మనీ దందా.. నకిలీ పత్రాల ముఠా.. అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో అచ్చమ్మ కుటుంబానికి జరిగిన అన్యాయం ,ఇల్లు కూల్చివేతపై బాల గురవయ్య , మరో పది మందిపై కిడ్నాప్, హత్యాయత్నం, ఫోర్జరీ, మోసం, దొంగతనం, ట్యాంపరింగ్, ఆస్తి నష్టం, సీనియర్ సిటిజన్స్ జీవించే హక్కును కాలరాయటం తదితర సంబంధిత సెక్షన్లతో కేసులు వెంటనే నమోదు చేయాలని, లగేజ్ టాటా ఆటో, కారు, జెసిబి లను సీజ్ చేసి, ఈ వాహనాల డ్రైవర్లు, యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేసి అందరినీ జైలుకు పంపి కఠినంగా శిక్షించాలన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



ఆత్మకూర్ /(కదిలించే వార్త) మే 24:మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని వి ఓ భవనంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఆత్మకూరు,దామెర,గీసుగొండ, సంగెం మండల కేంద్రాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించామని అన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామని, దానికి అనుగుణంగా మార్కెటింగ్ వ్యవస్థను తీసుకురాబోతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వి హబ్ తో వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకున్నామని అన్నారు. రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి అని,వారిని ఆర్థికంగా నిలబెట్టాలి అని,ఆర్థిక క్రమ శిక్షణతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

## లగేజీ వాహనాలలో ప్యాసింజర్లను తరలిస్తే చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ ...

క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు

రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్న పోలీసులు





అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) మే 24:లగేజీ వాహనాలలో ప్యాసింజర్లను తరలిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యాప్తంగా పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ఆదేశాలతో ఈరోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లగేజీ వాహనాలలో కూలీలను అధిక సంఖ్యలో తీసికెళితే ఫైన్లు తప్పవని సూచిస్తున్నారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో కూడేరు మండలం బ్రాహ్మణపల్లి క్యాంపులో అవగాహన కార్యక్రమం

జిల్లా పోలీస్ సైబర్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ...

పలు సైబర్ నేరాలపై అవగాహన చేసిన సైబర్ సెల్ పోలీసులు



అనంతపురం,(కదిలించే వార్త) మే 24: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో కూడేరు మండలం బ్రాహ్మణపల్లి క్యాంపులో ఎన్సీసీ కేడెట్లకు సైబర్ మోసాలపై అనంతపురం సైబర్ విభాగం పోలీసులు అవగాహన చేశారు. ప్రస్తుత పరిస్థితులలో చోటు చేసుకుంటున్న పలు సైబర్ నేరాలపై నిపుణులైన సైబర్ సెల్ పోలీసులు వివరించారు. ముఖ్యంగా... కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? నేరం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ ఫలితాలు వస్తాయి, ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? మొదలగు విషయాలపై కేడెట్లను చైతన్య పరిచారు. అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది షేక్షావలి, మెర్సీ, వందలాది మంది ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతపురం శివారు ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా నిఘా

శ్రీనగర్ కాలనీ శివారు ప్రాంతంలో నేరాలకు చెక్ పెట్టిన 4 వ పట్టణ పోలీసులు



అనంతపురం,(కదిలించే వార్త) మే 24: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం శివారు ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా నిఘా వేశారు. స్థానిక శ్రీనగర్ కాలనీ శివారు ప్రాంతంలో సి.ఐ కనుమూరి సాయినాథ్ పర్యవేక్షణలో 4 వ పట్టణ పోలీసులు నేరాలకు చెక్ పెట్టారు. ఓపెన్ డ్రింకింగు, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా నిర్మానుష్య మరియు బహిరంగ ప్రదేశాలలో డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేశారు.



## కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

మంత్రులు ఇతర నాయకులతో కలసి ఏర్పాట్ల పర్యవేక్షణ

జగన్ రెడ్డి సొంత జిల్లాలో టిడిపి సత్తా చూపుతామన్న దగ్గుపాటి



కడప, (కదిలించే వార్త) మే 24: కడప కేంద్రంగా ఈనెల 27వ తేదీ నుంచి జరగనున్న మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. శనివారం సాయంత్రం ఆయన మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు, అనంతపురం ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఇతర నాయకులతో కలసి మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక, వీఐపీల గేలరీ, కార్యకర్తల గ్యాలరీలలో ఏర్పాట్లను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం మహానాడు నిర్వహణ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. పలు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి సొంత జిల్లాలో తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది ఈనెల 27 నుంచి చూపిస్తామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పసుపు పండుగలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## కడపలో జరిగే మహానాడుకు తరలి రండి

కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

మహానాడుకి జన సమీకరణపై టీడీపీ కార్యాలయంలో సమావేశం

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా, పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో కలసి చర్చలు



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 24: ఈనెల 27 నుంచి కడపలో జరగనున్న రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహానాడుకు తరలి వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏ రోజు అక్కడికి వెళ్లాలి కార్యకర్తలు వచ్చేందుకు వాహనాలు, భోజన సౌకర్యం వంటి వాటి గురించి చర్చించారు. అనంతపురం నియోజకవర్గం నుంచి ఎంత మంది వస్తారన్న దానిపై వివరాలు సేకరించారు. తొలి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి, రెండో రోజు కూటమి ఏడాది విజయాలపై చర్చ, మూడో రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని నాయకులన్నారు. అందుకే చివరి రోజు బహిరంగసభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు తెలిపారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, జిల్లా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ జడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ తనయుడు, టిడిపి నాయకుడు ఉమర్ ముక్తియార్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంత ప్రభుత్వాసుపత్రిలో విశ్రాంతి ధామమ్ కి భూమి పూజ

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా.. ప్రభుత్వాసుపత్రుల్ని మారుస్తున్నాం

విశ్రాంతి ధామమ్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

త్వరలో 1200పడకల ఆసుపత్రికి మారుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ముంబై తరహాలో డార్మెట్రీ కూడా నిర్మిస్తామన్న ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 24: ప్రభుత్వాసుపత్రిలో రోగుల అటెండర్ల సౌకర్యం కోసం రాష్ట్రంలో మూడవ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఈ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి ఇవాళ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీసీ వరుణ్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మాజీ ఎంపీ సైపుల్లా, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తో పాటు ప్రభుత్వాసుపత్రి వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. 75 లక్షల రూపాయలతో విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండర్లు పడుతున్న ఇబ్బందులు చూసి ఇలాంటి విశ్రాంతి ధామమ్ నిర్మించాలని ఎంపీని కోరగా.. ఆయన తన ఫండ్స్ నుంచి నిధులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం 560 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికీ 1200 మంది చికిత్సలు అందుతున్నాయన్నారు. 2500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 1200 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరినట్టు చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు మారుస్తున్నామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న విశ్రాంతి ధామమ్ ఫస్ట్ ఫ్లోర్ లో ముంబై తరహాలో డార్మెట్రి కూడా నిర్మిస్తామన్నారు. నామ మాత్రపు ఛార్జీలతో అటెండర్లు ఉండేలా చూస్తామన్నారు. ఇంకా మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇలాంటి విశ్రాంతి ధామమ్ మూడవదిగా చెప్పారు. రోగులు అటెండర్లు ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... అందుకే దీనిని తీసుకొచ్చామన్నారు. మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటివి నిర్మించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. విశాఖ, తిరుపతి తర్వాత అనంతపురంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే సెంట్రల్ ల్యాబ్ కూడా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి ఇక్కడ రోగులకు మెరుగైన సౌకర్యాలు అందే విధంగా చూస్తామన్నారు.

## కులాలకు, మతాలకు అతీతంగా ఈ ఉత్తమ ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం అభినందనీయం..

అనంత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్

ఉత్తమ విద్యార్థి పురస్కారాల వేడుక పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్..

ఆకుల రాఘవేంద్ర ని అభినందించిన జిల్లా కలెక్టర్



అనంతపురం, **(కదిలించే వార్త) మే 24:** నేడు కలెక్టర్ ఛాంబర్ నందు ఉత్తమ ప్రతిభా పురస్కారాల పోస్టర్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏపీఎస్ఎఫ్ ఇన్స్పైర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి లో 550 మార్కుల పైన సాధించినటువంటి విద్యార్థులు విద్యార్థులకు కులాలు, మతాలకు అతీతంగా ఉత్తమ విద్యార్థి పురస్కారాలు అందజేయడం అభినందినీయమని.. ఈ సదవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులందరూ సభ్యులు చేసుకోవాలని కోరారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రధాన కారకులు ఆకులు రాఘవేంద్ర ని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ ఈ సందర్భంగా ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ 550 పైన వచ్చిన విద్యార్థుల మీద ఈ అవకాశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర ఏపీఎస్ఎఫ్ నాయకులు గురుసాయి , పవన్ కుమార్ రెడ్డి ,ఇన్స్పైర్ స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్స్ లెక్చరర్ చంద్రశేఖర్ , వాసు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంలో పచ్చి రొట్టె జీలుగలు నేలకు ఎన్నో లాభాలు




నల్లబెల్లి **(కదిలించే వార్త) మే 24:** సేంద్రియ వ్యవసాయంలో పచ్చి రొట్టె జీలుగలు నేలకు ఎంతో లాభాలు వానాకాలం లో వేసుకోడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై నల్లబెల్లి కి 200 జీలుగ బస్తాలు రావడం జరిగింది. ఒక్కో బస్తా సైజ్ 30 కిలోలు ఉండగా, బస్తా ధర 2137 రూపాయల 50 పైసలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రైతులు తమయొక్క పట్టాదారు పాసుపుస్తకం మరియు ఆధార్ ల జిరాక్స్ ప్రతులను ఆయా సెంటర్లలో సమర్పించి విత్తనాలు కొనుగోలు చేయవలిసిందిగా పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ వాడడం వల్ల పంటలకు,నేల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయి.ఇవి ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయంలో, మట్టిని మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి, మట్టి జీవక్రియలను ఉత్తేజితం చేస్తాయి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ఖర్చు తగ్గిస్తుంది. సేంద్రియ పదార్థం పెరిగి, మట్టి సూత్రధర్మాలు పెరిగి, నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది. కావున మండలంలోని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి, తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తిరుపతిరెడ్డి రమేష్, డ్యాగల రాజేష్, కర్ణాకర్,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## వధూవరుల ను ఆశీర్వదించిన ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్: **(కదిలించే వార్త) మే 24:** పులివెందుల పట్టణంలో జరిగిన పలువురి వివాహ కార్యక్రమాల్లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరు కాలేకపోవడంతో శనివారం వారి నివాసాలకు వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. వంకబడి వి.రవి కిషోర్ నాయుడు, విజయ లక్ష్మీ దంపతుల కుమారుడు పవన్ సాయి కిషోర్ నాయుడు, లయ మాధురి లను, మారుతి హాల్ సమీపంలో ఉన్నరజినీ ఫాన్సీ స్టోర్ యజమాని సుంకు రజినీ కాంత్,సుంకు లక్ష్మీ కుమార్తె సాయి వెన్నెల , కాంబోజి హరి, దేవిల కుమారుడు కంబోజి గంగా నిఖిల్ దంపతులను, నేడుజరగబోయే కావేటి గంగన్న కుమారుడు కే బాబు, మహాలక్ష్మి ల కుమార్తె మానస పెళ్ళి కుమారుడు మహేష్ లను ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు నూతన వధూవరులను అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం వైకాపా సీనియర్ నాయుడు బంగారు అంగడి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా వారిని పలకరించారు. అంతకుముందుగా సాయి వెన్నెల ,గంగా నిఖిల్ బుద్ధుని విగ్రహాన్ని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, గంగాధర్ రెడ్డి, పార్నపల్లె కిషోర్, కోడి రమణ, సోపాల వీర, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దగ్గుపాటి ఆలోచించుకొని మాట్లాడాలి

అనంతపురం డంప్ యార్డ్‌లో

రూ.23 కోట్లతో బయోమైనింగ్ ప్రాజెక్ట్

ఇప్పటి వరకు కేవలం రూ.9.58 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపు

వైసీపీ హయాంలో చెల్లించింది రూ.5.36 కోట్లు మాత్రమే

దగ్గుపాటి ఎమ్మెల్యే అయ్యాక

రూ.4.22 కోట్ల చెల్లింపులో మతలబేంటి?

డంప్ యార్డ్‌లో అవినీతి అంటూ

కౌన్సిల్ బయట దగ్గుపాటి ఆరోపణలు

కౌన్సిల్ సమావేశంలో మాత్రం బిల్లులు చెల్లించాలనడం ఏంటి?

కీలక వీడియోను విడుదల చేసిన వైసీపీ

యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర

డంప్ యార్డ్ అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలి

వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి..

ఈ 11 నెలల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

దమ్ముంటే కూటమి ప్రభుత్వంలో జరిగిన

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయండి

గాలివాటంతో వచ్చిన ఎమ్మెల్యేవి.. గాలివాటంలోనే పోతావ్..!

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే దగ్గుపాటి ఆరోపణలు

సమయం వచ్చినప్పుడు అన్నీ బయటకు తీస్తాం

అనంతపురం,**(కదిలించే వార్త) మే 24:** అనంతపురంలోని డంప్ యార్డ్‌లో అవినీతి జరిగిందంటూ నిత్యం ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు, 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్ర కౌంటర్ ఇచ్చారు. ఓ వైపు డంప్ యార్డ్‌పై విచారణ జరుగుతుండగానే ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో బయో మైనింగ్‌కు సంబంధించి బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరిన కీలక వీడియోను విడుదల చేశారు. ఎన్నికల ముందు నుంచి డంప్ యార్డ్‌లో అవినీతి అంటూ బయట మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్.. కౌన్సిల్ సమావేశంలో మాత్రం బిల్లులు చెల్లించాలని చెబుతున్నారని అన్నారు. బయట ఒకలా.. కౌన్సిల్‌లో ఒకలా మాట్లాడుతున్న దగ్గుపాటిని "లోపల..బయట ఎమ్మెల్యే"గా అభివర్ణించారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ. 23 కోట్లతో అనంతపురం డంప్ యార్డ్‌లో బయోమైనింగ్ చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ. 9.58 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపులు జరిగినట్లు చెప్పారు. ఇందులో వైసీపీ హయాంలో కేవలం రూ. 5.36 కోట్లు మాత్రమే బిల్లులు చెల్లించినట్లు స్పష్టం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే అయ్యాక రూ. 4.22 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. ఇప్పటికే తాను 70 కోట్ల ఎమ్మెల్యే అని దగ్గుపాటి చెప్పుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోందని, కూటమి పాలనలో డంప్ యార్డు బిల్లుల చెల్లింపులో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. నిజంగా డంప్ యార్డ్‌లో అవినీతి జరిగింటే ఈ 11 నెలల్లో విచారణ చేయించడం చేతకాలేదా? అని ప్రశ్నించారు. 2021లో డంప్ యార్డులో బయోమైనింగ్ ప్రారంభించి 2023లో పూర్తి చేసినట్లు కాంట్రాక్టర్లు



చెప్పారని, ఇందుకు సంబంధించి బిల్లులను అధికారులు ప్రాసెస్ చేశారన్నారు. వైసీపీ హయాంలో ఎక్కడా కూడా పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని మేయర్ వసీం కూడా ఇప్పటికే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత రూ. 4 కోట్లకు పైగా ఈ ప్రభుత్వంలో బిల్లులు చెల్లించారని, దీనివల్ల ఎవరికి లబ్ధి చేకూరిందో ఎమ్మెల్యే దగ్గుపాటి సమాధానం ఇవ్వాలన్నారు. బయోమైనింగ్‌పై విచారణకు కౌన్సిల్ సభ్యులంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బిల్లులు చేసిన, పనులు పరిశీలించిన కమిషనర్లు, స్వచ్ఛ ఆంధ్ర ఉద్యోగులు అందరిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడైనా అవినీతి జరిగిందని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాన్నారు. ఇటీవల అనంతపురం జెడ్పీ చైర్పర్సన్ వ్యక్తిగత చాంబర్‌లో జగన్ ఫోటో ఉంటే అధికారాన్ని ఉపయోగించి జెడ్పీ సీఈఓను మూడు రోజుల్లో బదిలీ చేశారని, అదే తరహాలో అధికారాన్ని ఉపయోగించి డంప్ యార్డ్ అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేయలేరా? అని ప్రశ్నించారు. వాస్తవాలు కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే దగ్గుపాటి చేసే అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే గత ప్రభుత్వానికి అవినీతి మరకలు అంటిస్తున్నారని అన్నారు.

### అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?

అనంతపురం నగరంలో ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని దగ్గుపాటి ప్రసాద్ అంటున్నారని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సాకే చంద్రశేఖర్ తెలిపారు. వైసీపీ హయాంలో ఏ డివిజన్‌లో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చిద్దామని, అదే సమయంలో కూటమి 11 నెలల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నగర పాలక సంస్థకు ఒక్క రూపాయి అయినా తెచ్చారా? అని అన్నారు.

### ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు అంతా ఓడినోళ్లే..!

అనంతపురానికి 40 రోజుల్లో వచ్చి 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న నాయకుడిని ఓడించానని దగ్గుపాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు సాకే చంద్రశేఖర్ కౌంటర్ ఇచ్చారు. దగ్గుపాటి ప్రసాద్ ఈ నియోజకవర్గానికి ఎలా వచ్చారో అందరికీ తెలుసన్నారు. గాల్లో వచ్చి గాలివాటంలో గెలిచిన దగ్గుపాటి గాలిమాటలు మాట్లాడుతున్నారని, అదే గాలికి కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కూడా ఓడిపోయిన వాళ్లేనని గుర్తుపెట్టుకోవాలన్నారు.

### పిల్లి కళ్లు మూసుకున్నట్టే దగ్గుపాటి తీరు..!

దగ్గుపాటి ప్రసాద్ చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకే చంద్రశేఖర్ సూచించారు. వీలైతే ప్రభుత్వంతో పోరాడి నగర పాలక సంస్థకు రూ. 50 కోట్లో.. రూ. 100 కోట్లో తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టాలని హితవు పలికారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడలేదని అనుకుంటుందని, దగ్గుపాటి ప్రసాద్ తీరు కూడా అలాగే ఉందని చురకలంటించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, సరైన సమయంలో వాళ్లే బుద్ధి చెబుతారన్నారు.

బిల్లులు చెల్లించాలని ఎందుకు కోరారు?

వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, 30వ డివిజన్ కార్పొరేటర్ మల్లెమీద నరసింహులు మాట్లాడుతూ డంప్ యార్డులో అవినీతి జరిగిందని చెబుతూనే బిల్లులు చెల్లించాలని ఎందుకు కోరుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించారు. 11 నెలల కాలంలో అనంతపురానికి దగ్గుపాటి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని, అందుకే అవినీతి ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు.

### విచారణ చేయాలని మేమే కోరుతున్నాం

వైసీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రలేఖ మాట్లాడుతూ ఎన్నికలకు 40 రోజుల క్రితం అనంతపురానికి వచ్చానని దగ్గుపాటే అంటున్నారని, అందుకే ఐదేళ్లలో ఇక్కడ ఏ అభివృద్ధి జరిగిందో ఆయనకు అవగాహన లేదన్నారు. ఎన్నికల తర్వాతి నుంచి అవినీతి ఆరోపణలు చేయడం మినహా ఆయన చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. డంప్ యార్డ్ అవినీతి ఆరోపణలపై విచారణ చేయాలని మేం చెబుతున్నా ఎందుకు చేయడం లేదన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వెంకటేశు ఇటీవల మహానాడులో తనకు అన్యాయం జరుగుతోందని ఆత్మహత్యకు ప్రయత్నించారని గుర్తు చేశారు. సొంత పార్టీ నాయకుడికే న్యాయం చేయలేని దగ్గుపాటి.. ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రెండేళ్లు కోవిడ్ ఉన్నా ఎక్కడా అభివృద్ధి ఆగలేదన్నారు.

### మీ భూమిపూజలన్నీ మా హయాంలోవే..!

37వ డివిజన్ కార్పొరేటర్ అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దగ్గుపాటి ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఆయన ఎమ్మెల్యే అయ్యాక బిల్లులు చెల్లించాలని కౌన్సిల్‌లో చెప్పారని తెలిపారు. ప్రస్తుతం కార్పొరేషన్‌లో అధికారులంతా మీ హయాంలో నియమించిన వాళ్లే. ఎక్కడ అవినీతి జరిగిందో తేల్చండి అని సవాల్ విసిరారు. ప్రస్తుతం దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న భూమి పూజలన్నీ వైసీపీ హయాంలో ఆమోదించిన పనులేనని గుర్తు చేశారు. 11 నెలల్లో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న దగ్గుపాటికి తన పాలనపై నమ్మకం ఉంటే వైసీపీ నుంచి టీడీపీలోకి చేర్చుకున్న కార్పొరేటర్లతో రాజీనామా చేయించి పోటీ చేయాలని సవాల్ విసిరారు. సమావేశంలో కార్పొరేటర్లు దుర్గాదేవి, కమల్‌భూషణ్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు లక్ష్మన్న, దాదాఖలందర్, రామచంద్ర, సాకే కుళ్లాయిస్వామి, కాకర్ల శీన పాల్గొన్నారు.

# త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

త్వరలో అక్రమ కేసుల మాఫీ పై నిర్ణయం

రాయలసీమ అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

కడప మహానాడు విజయంతం చేద్దాం : మంత్రి సవిత

పుట్టపర్తి, **(కదిలించే వార్త) మే 24:** పుట్టపర్తి : టీడీపీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు పంపిణీ చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. దేశంలో ఏ పార్టీకీ లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమన్నారు. కన్నబిడ్డల మాదిరిగా కార్యకర్తలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కాపాడుకుంటున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. పేద కార్యకర్తల పిల్లల చదువులకు పార్టీ అధిష్టానం అండగా నిలుస్తోందన్నారు.

### రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం...

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ జోరుగా సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరో కొద్ది నెలల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం



పూర్తయితే, రాయలసీమలో ప్రాజెక్టులన్నీ నీటితో నింపు కోవొచ్చునన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు కూడా



పూర్తయితే రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. సీఎం చంద్రబాబు రాకతో, రాయలసీమలో పలు



పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేయానికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ

గడిచిన ఎన్నికల్లో కూటమి విజయంలో కార్యకర్తల కృషి మరువలేనిదని మంత్రి సవిత కొనియాడారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు పంపిణీ చేస్తామని, ఇప్పటికే ఈ దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపైనా బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తల పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించి మహానాడు విజయవంతానికి జిల్లా టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు..!

ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

అడిషనల్ ఎస్పీని కోరిన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

వైసీపీ నేతలతో కలిసి ఫిర్యాదు పత్రం అందజేత

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి

నాకే ప్రొటెక్షన్ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి?

ఓ బీసీ మహిళ జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఉంటే ఓర్వలేకపోతున్నారా?

ఎమ్మెల్యేలు బుద్ధి తెచ్చుకుని సుపరిపాలన అందించండి

పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు : అనంత వెంకటరామిరెడ్డి

సీఎం ఫొటోలే ఉండాలన్న నిబంధన ఎక్కడైనా ఉందా?

కేసు బుక్ చేసి విచారణ చేయండి : తలారి రంగయ్య

అనంతపురం,**(కదిలించే వార్త) మే 24:** తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టీడీపీ ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఈ మేరకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న, మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి శనివారం అడిషనల్ ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మీడియాతో మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు నా అనుమతి లేకుండా నా వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. వాస్తవానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటోతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు జెడ్పీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఆయన ఫోటోను నా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నా. ఒక వేళ జగన్ ఫొటో ఉండకూడదని మాకు వాళ్లు చెప్పింటే మా నాయకులతో చర్చించి నిర్ణయం తెలియజేసేవాళ్లం. అలా కాకుండా అనుమతి లేకుండా నా ఛాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఒక బీసీ మహిళ జెడ్పీ చైర్మన్‌గా ఉందన్న విచక్షణ లేకుండా జ్ఞానాన్ని మరచి నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ప్రజాస్వామ్యంలో గౌరవంగా ఉన్న నాకు అవమానం జరిగేలా ప్రవర్తించడం బాధాకరం. ఈ విషయంలో జెడ్పీ అధికారులకు ఎలాంటి సంబంధం లేదు. కానీ జెడ్పీ సీఈఓను రెడ్డి అంటూ సామాజిక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడి కక్షసాధింపు ధోరణిలో ఫొటోలు తీయించడం బాధాకరం. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎమ్మెల్యేలు వాటిపై దృష్టి పెట్టాలి. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో తొలి బీసీ మహిళా చైర్‌పర్సన్‌గా ఉన్న నాకే ప్రొటెక్షన్ లేకుండా అవమాన పరిచారు. ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? చంద్రబాబు, కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టండి. జిల్లాలో రైతాంగం అకాల వర్షాలతో నష్టపోయారు. రైతులకు ఏ పథకం అందించలేదు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు



చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా పరిపాలన చేయండి. ఎక్కడో అట్టడుగున ఉన్న బోయ సామాజిక వర్గానికి చెందిన నన్ను గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఏం గుర్తింపు ఇచ్చారు? బీసీ మహిళలు రాజకీయంగా ఎదగకూడదని అనుకుంటున్నారా? రాయదుర్గం, గుంతకల్లు ఎమ్మెల్యేలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే. బీసీలపై మీకు గౌరవం ఉంటే వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వండి. మా జగనన్న గుర్తించడం వల్లే గతంలో గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ రోజు మమ్మల్ని గౌరవించారు కనుకే మేం జగనన్న ఫొటోను మా



వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నాం. బీసీ మహిళ చైర్మన్‌గా ఉందని మీరు ఓర్వలేకపోతున్నారు. మీ బెదిరింపులకు మేం భయపడం. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాతో పాటు జెడ్పీటీసీలకు, జెడ్పీ అధికారులకు ప్రొటెక్షన్ కల్పించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు

పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు..!

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన జెడ్పీ సమావేశం జరిగే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతరులు కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చాంబర్‌లోకి ప్రవేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను ఎలా పెడతారంటూ దుర్భాషలాడారు. వ్యక్తిగతంగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను కించపరిచారు. వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీని కోరాం. ప్రజాస్వామ్యంలో ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. స్థానిక సంస్థలనేవి ఇండిపెండెంట్ బాడీలు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇండిపెండెంట్ బాడీలు. అక్కడ ముఖ్యమంత్రి ఫొటోలే ఉండాలి.. ఇతరుల ఫొటోలు ఉండకూడదన్న నిబంధన ఎక్కడా లేదు. చైర్మన్ హోదాలో కేటాయించిన గదిలో ఎవరి ఫొటోలు ఉండాలి? ఎవరివి ఉండకూడదు అనే



రూల్స్ లేవు. జెడ్పీ సమావేశం జరుగుతుండగానే మధ్యలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇతర వ్యక్తులను తీసుకెళ్లి జెడ్పీ మహిళా చైర్‌పర్సన్‌ను కించపరిచేలా వ్యవహరించారు. ఎమ్మెల్యేలు తమ కాలర్స్‌కు వైర్‌లెస్ మైక్‌లు పెట్టుకుని పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు. శాసన సభ్యులు జిల్లా పరిషత్‌లో అధికార మెంబర్లు కాదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు గౌరవ సభ్యులు మాత్రమే. వారికి ఓటు హక్కు కూడా లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆమె ఎన్నికల కాలేదు. కేవలం జెడ్పీటీసీలతోనే ఎన్నికయ్యారు. ఇప్పటికీ మా పార్టీకే జిల్లా పరిషత్‌లో మెజార్టీ ఉంది. ఇక్కడే కాకుండా అనంతపురం కార్పొరేషన్‌లో కూడా ఇలాంటి చర్యలకే పాల్పడ్డారు. వెంటనే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరాం. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికీ వైసీపీ అధికారంలో ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడక్కడా దించారు. కొన్ని చోట్ల దించాలని ప్రయత్నించారు. అందులోనూ వాళ్లు వైఫల్యం చెందారు. ఇక చేతగాక జెడ్పీ చైర్మన్ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా చూడాలని చేశారు. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలను భయభ్రాంతులను చేయాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతోంది. జెడ్పీ చైర్మన్ పర్మిషన్ లేకుండా ఆమె వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లిన కళ్యాణదుర్గం, మడకశిర, అనంతపురం ఎమ్మెల్యేలతో పాటు వీడియోలో ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆశీస్సులతో
# నిత్యాన్న ప్రసాద వితరణ 839వ రోజు



కసాపురం, (కదిలించే వార్త) మే 24: కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతిదేవస్థానం లో శనివారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి ఈరోజు 839వ రోజు అన్న ప్రసాద వితరణ దేవస్థానం ధర్మకర్తలు పరశు రాముడు తలారి శకుంతలమ్మ కూతురు అల్లుడు మయూరి రఘు దంపతుల చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ జరిగినది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదు స్వీకరించడం జరిగినది అనంతరం రఘు మాట్లాడుతూ ఇంతటి మహా క్షేత్రము నిత్య అన్నదానం చేయడము ప్రతినిత్యం ఎంతోమంది అనాధలు సాధువులు బిక్షాటన చేసుకునే వృద్ధులు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాదాచారులు వందల మందికి భోజనం ప్రతిరోజు జరుగుతుంది ఎన్ని కోట్లు ఉన్నా ఎవరికి సాధ్యం కానిది ఎవ్వరూ చేయనటువంటి ఇంతటి శాశ్వత పుణ్యా కార్యాన్ని చేసిన మా అత్తమామలకు నిండు నూరేళ్లు అష్ట ఆయురారోగ్యాలను శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారు ఇవ్వాలని కోరుచున్నాము పరశు రాముడు మాట్లాడుతూ ఈ దైవ పుణ్యకార్యాలలో భక్తులు భాగస్వాములు అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది జీవితమంటే మనము చచ్చే వరకు బ్రతకడం కాదు పదిమంది మనసులో పది కాలాలపాటు జీవించడమే జీవితం సహాయం చేయడం అంటే మనసుకు తోచినప్పుడు తోచినంత సహాయం చేయడం కాదు ఎదుటి వారికి అవసరమైనప్పుడు అవసరమైనంత సహాయం చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో అన్నదాన ఆలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు.



# పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలి. ::
# రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్)



అనంతపురం, (కదిలించే వార్త) మే 24: ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు (జడ్పీ) పదోన్నతులలో జీవో ఎంఎస్ నంబర్ 2 అమలు చేసి, ఆ జీవో ప్రకారం ఏ క్యాడర్ కు ఆ క్యాడర్ లోనే అడాక్వేసి ని చూపించి, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని మొదట జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అర్ నారాయణ నాయక్ కలిసి వినతి పత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఒక డీఎస్సీలో సెకండ్ గ్రేట్ టీచర్ (ఎస్ జి టి)గా ఎంపికై సేవా పుస్తకం ఓపెన్ చేసి, కొన్ని సంవత్సరాల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో వేరే డీఎస్సీ రాసి స్కూల్ అసిస్టెంట్ (ఎస్ ఎ)పోస్ట్ కు ఎంపికై, అదే సేవా పుస్తకం కొనసాగిస్తూ ఒక్కరోజు కూడా సర్వీస్ బ్రేక్ లేకుండా ఉన్నవారికి ఎస్జిటి సర్వీస్ కి పాయింట్స్ ను కేటాయించవలెను. రెండుసార్లు రేసులైజేషన్ కి గురైన వారికి అదనపు పాయింట్స్ ను కేటాయించాలి. సర్వీస్ కి రావాల్సిన పాయింట్లలో డెసిమల్ నంబర్స్ తో సహా చూపించాలి. తదితర అంశాల పై తెలియజేయడం జరిగింది.వీటి అన్నిటి పైన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, విద్యాశాఖ మంత్రి ఉన్నత అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఇఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు బి రాజశేఖర్ జార్జ్ ఆర్ మల్లికార్జున వెంకటేష్ నాయక్ సత్యనారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# " ఎస్ కె యూనివర్సిటీ లో యోగ కార్యక్రమం
# -పాల్గొన్న వైస్ చాన్సలర్ ప్రోపేసర్ బి అనిత.






అనంతపురం రూరల్, ఎస్కేయూ, (కదిలించే వార్త) మే 24: అంతర్జాతీయ యోగ దినోస్తావం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర " మాసోస్తవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమం నాల్గవ రోజు అనంతపురం నందు శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలం నందు యోగ కార్యక్రమం ఉదయం 7గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి అనిత ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి ఇరువురు యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ జి వెంకట నాయుడు ,రిజిస్టర్ రమేష్ బాబు ,స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ బి జెస్సీ ,కళాశాల ప్రిన్సిపాల్స్ ,బోధన బోధనేతర సిబ్బంది ,ఆయుష్ జిల్లా అధికారి , డా రామ్ కుమార్ , యోగ మాస్టర్లు గురురాజరావు , కృష్ణవేణి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజా హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్: (కదిలించే వార్త) మే 24: ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని, నాయకులకు, కార్యకర్తలకు అండగాఉంటామని, ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. ఉచిత బస్సు, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం.....

## జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్




పుట్టపర్తి, (కదిలించే వార్త) మే 24: గర్భస్థ,పిండ లింగనిర్ధారణపరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారిపైచట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హెచ్చరించారు శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం%-%1994అమలుపైజిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీసలహాకమిటీసమావేశాన్ని అడ్వైజరీ కమిటీ సభ్యులు ( హిందూపురం)అదనపుజిల్లాజడ్జికె.శైలజాతోకలిసినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూగర్భస్థ శిశువు ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వైద్య,ఆరోగ్య శాఖ మహిళావృద్ధి, శిశుసంక్షేమశాఖ,మెప్మా,మునిసి పల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమన్వయంతో పనిచేసి జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీపీఎన్ డిటి) చట్టంఅమలుకుపటిష్టమైనచర్యలు చేపట్టాలన్నారు. పీసి %డ% పీఎన్ డిటి చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్,డెకాయ్ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్. జి.వోల ప్రతినిధుల సమన్వయంతో సంబంధిత అధికారులు ముమ్మరం చేయాలని ఆదేశించారు జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. అలాగేస్కానింగ్ ధరలపట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. దీనిపై సంబంధిత అదికారులు ముమ్మర తనిఖీలు చేపట్టాలనితనిఖీలలోప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించనివారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితిలోను డాక్టర్ సలహా మేరకే మందులను వేసుకోవాలన్నారు. షాపుల్లో మందులుకొనివేసుకోవడం వల్ల వచ్చే అనర్థాల పై సంబంధిత అధికారులుఅవగాహనకార్యక్రమంలో వివరించాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల యొక్క వైద్య చికిత్సపై కూడా సంబంధిత అధికారులు ఆరాతీయాలనితెలిపారు. ముఖ్యంగా జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళిక మరియు గుర్తించిన వివరాల నివేదికలను సంబంధిత అధికారుల లక్ష్య సాధన నివేదికలను ప్రతివారం తనకు సమర్పించాలని డిఎం హెచ్ఓ ను సూచిస్తూ కలెక్టర్ ఆదేశించారు.

ఈసందర్భంగా గత కమిటీ సమావేశంలో ఆమోదించినఅంశాలపైకలెక్టర్ సమీక్షించారు. అలాగే బాలిక సంరక్షణకుగ్రామస్థాయిలోఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీల సిబ్బందినిబాగస్వామ్యంచేయాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన బాలికలకు, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ స్కానింగ్ పై అవగాహన కల్పించాలని తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షల నిర్వహించిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిని సీజ్ చేయడమే కాకుండా డాక్టర్లపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

### లింగ నిర్ధారణ నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి......

### అదనపు జిల్లా జడ్జి కే శైలజ

జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు సరిహద్దు ప్రాంతాల్లో జరగకుండా లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని అదనపు జిల్లా జడ్జి (హిందూపురం) కె. శైలజ సూచించారు. జిల్లాకుసరిహద్దు కర్ణాటక ప్రాంతం ఉన్నందునపక్కజిల్లాలోలింగనిర్ధారణ పరీక్షలు చేయించే అవకాశం ఉందని దీనిపై గట్టి నిఘాఉంచాలని సూచించారు. ఆరోగ్యశాఖ అధికారులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలుపరిచేవిధంగాప్రణాళికనురూపొందించుకోవాలని, అలాగే సరిహద్దుల నడుస్తున్న స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, సరిహద్దు గ్రామాల్లో ఆరోగ్య విద్య, బాలికల ప్రాధాన్యత గురించి అవగాహన సదస్సులు నిర్వహించే విధంగా చర్యలుతీసుకోవాలని జిల్లా అదనపు జడ్జి సూచించారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూడిఎంహెచ్ఓ ను ఉద్దేశించి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నివేదికలు పక్కాగా లేవని తనకు సమర్పించిన నివేదికలలోసమాచారంఅసంపూర్తిగాఉందనితెలియజేస్తూకలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమీక్ష చేస్తున్నసమయంలోపూర్తిసమాచారం లేకపోతే ఎలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు సంబంధించిన అవసరమైన అంశాలనువాటికి సంబంధించిన పూర్తి వివరాలనుఎప్పటికప్పుడు నివేదికల ద్వారా అందించాల్సిన బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు. వైద్యఆరోగ్యశాఖపరిధిలోచేపడుతున్న అనేకఅంశాలను నివేదికల ఆధారంగా జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి హాజరయ్యే సమయంలోపూర్తిసమాచారంతోహాజరు కావాలని సంబంధితఅధికారులను హెచ్చరించారు. ఎలాంటి సమాచారం లేకుండాసమావేశాలకు హాజరైతే ఇకపై ఉపేక్షించడం జరగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఫిరోజ్ బేగం, డిఐవోడా.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నర్సింగ్ అధికారి వీరమ్మ, బత్తలపల్లి ఆర్డిటి డైరెక్టర్ డా.ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల నాణ్యత బాగుండాలి

### క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి

### కార్డుదారులు, వినియోగదారులతో ప్రవర్తన బాగుండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురం, (కదిలించే వార్త) మే 24: రేషన్ సరుకుల నాణ్యత బాగుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్బ్యాక్ పై ఎఫ్పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత పథకమని, ఇది క్షేత్రస్థాయిలో బాగా అమలు అవ్వాలని, దీనిని అందరూ అర్థం చేసుకుని చక్కగా పనిచేయాలన్నారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు జెసి, డిఎస్ఓ, అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు తీసుకున్న రేషన్ సరుకులు నాణ్యత బాగుందా అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా కార్డుదారులకు ఫోన్ వెళ్లడం జరిగిందని, అందులో 50 శాతం కన్నా నాణ్యత తక్కువగా ఉన్న వారిని పిలిపించడం జరిగిందని, మళ్లీ ఇదే సమావేశం నెల రోజుల తర్వాత ఉంటుందని, అప్పుడు మిమ్మల్ని పిలుస్తామని, వచ్చే నెల కూడా నాణ్యత బాగాలేదని తెలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల మీరు రేషన్ సరుకులు తీసుకున్నారా అంటే అనంతపురం అర్బన్ లో ఎక్కువగా తీసుకోలేదని వచ్చిందని, మీ కార్డుదారులతో ప్రవర్తన బాగుండాలని, బాగా మాట్లాడాలని, వారిని గౌరవిస్తూ మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎండియు ఆపరేటర్లు డబ్బులు తీసుకున్నారా అంటే గుంతకల్లు, అనంతపురం అర్బన్ లలో నెగటివ్ ఫీడ్బ్యాక్ వచ్చిందని, గుంతకల్లులో 11 దుకాణాల పరిధిలో ఎక్కువ ధరలు తీసుకున్నారని వచ్చిందని, సిఎస్డిటిలు మీ పరిధిలోని ఎఫ్పి షాపుల పట్ల ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ ఉన్న ధర కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తున్నారా అంటే అమిత్ గ్యాస్ ఏజెన్సీ కింద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన బాగుందా అంటే లక్ష్మీ ఎంటర్ప్రైజెస్, కార్తికేయ ఇండేన్, సాయి ప్రేమ్ ఇండేన్ ఏజెన్సీలలో 100 శాతం బాలేదని ఫీడ్బ్యాక్ వచ్చిందని, ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఒక నెల తర్వాత మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా పరిస్థితిలో మార్పు రావాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి అధికారులు, ఎఫ్పి షాప్ డీలర్లు మంచిగా పని చేయాలని, చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్లలో అమ్ముతున్నారని, అలా జరగకుండా చూసుకోవాలన్నారు. ఒకటో తేదీ నుంచి ఎఫ్పి షాప్ ల నుంచి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సీఎస్డిటిలు, ఎఫ్పి షాప్ డీలర్లు, గ్యాస్ ఏజెన్సీలు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# యోగాంధ్రపై 100 శాతం దృష్టి పెట్టాలి

### - : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,(కదిలించే వార్త) మే 24: యోగాంధ్రపై 100 శాతం దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యోగాంధ్ర క్యాంపైన్ పై అధికారులు, ఆయాసంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపైన్ పై రోజువారీగా షెడ్యూల్ ని సమీక్ష చేస్తామని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ చేపట్టాలని, మాస్టర్ ట్రైనర్లకు, ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ముఖ్యమైనదన్నారు. మండల స్థాయిలో 27, 28, 29, 30, 31న ట్రైనింగ్ నిర్వహించాలని, గ్రామస్థాయిలో కూడా ట్రైనింగ్ నిర్వహించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ ఇప్పటివరకు 5,834 జరిగాయని, మండల వారీగా, అర్బన్ ప్రాంతాలలో మరిన్ని రిజిస్ట్రేషన్ పెంచాలన్నారు. జిల్లాస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు 100 మందితో రిజిస్టర్ చేయించాలని, మండలానికి 200 మంది ట్రైనర్స్ ని రిజిస్టర్ చేయించాలన్నారు. జిల్లాలో ఒక బృందంగా ఏర్పాటై కార్యక్రమాలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఎప్పటికప్పుడు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, జిల్లా షెడ్యూల్ అందులో షేర్ చేయాలన్నారు. యోగేంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. - ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయుర్వేదిక్ డాక్టర్ భాస్కర్, ఆయుష్ డాక్టర్ రామకుమార్, హోమియో డాక్టర్ లాల్యానాయక్ పురుష యోగా ఇన్స్ట్రక్టర్ గురురాజ్, ఫిమేల్ యోగా ఇన్స్ట్రక్టర్ కృష్ణవేణి, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతుల ఉత్సవాలు



సింహాద్రిపురం (కదిలించే వార్త) మే 24: సింహాద్రిపురం గ్రామంలో శ్రీ చౌడేశ్వరి ఆలయంలో శనివారం అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల బిందు సేవ కార్యక్రమం ఉత్సవంలా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు కళాకారులు కొత్తూరు ఆలయ నిర్వహకులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ఇంటింటికి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) మే 24: జిల్లాలో ప్రతిచోటా రోజు ఇంటింటికి చెత్త సేకరణ ఖచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఇంటింటికి చెత్త సేకరణపై వెనుకబడిన పంచాయతీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హ్యాబిటేషన్లలోనూ ఇంటింటికి చెత్త సేకరణ 100 శాతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరగగా, అందులో కందుకూరులో ఇంటింటికి చెత్త సేకరణ ఎందుకు జరగడం లేదని, ప్రతి చోట చెత్త సేకరణ పూర్తిగా చేయాలని, అందుకు అవసరమైన క్లాప్ మిత్రలను నియమించుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు చెత్త సేకరణ చేస్తున్నారా అంటే విడపనకల్లు మండలం గడేకల్లు చేయడం లేదన్నారు. తప్పనిసరిగా చెత్త సేకరణ ప్రతిరోజు చేయాలని, ఇందుకు సంబంధించి 15వ ఫైనాన్స్ నుంచి డబ్బు వస్తోందని, ఖర్చు పెట్టాలన్నారు. వచ్చేనెల ప్రభుత్వం నుంచి మళ్లీ సర్వే చేయడం జరుగుతుందని, సర్వేలో వెనుకబడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఎల్పిఓ విజయ్ కుమార్, డిపిఆర్సి అధికారి మాధవి, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

### ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





అనంతపురం, (కదిలించే వార్త) మే 24: ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డిఓ, కేశవ నాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరికుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.




# చరిత పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు

అనంతపురం, కదిలించే వార్త, మే 24 :

అదిరథ మహారథులు మేధావులు నాయకులు అధికారులు అనధికారులు అభిమానులు ప్రజల మధ్య అంగరంగ వైభవంగా చరిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజకీయ నాయకులు చరితకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ శాలువాలతో బొకేలతో కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాబోయే భవిష్యత్తులో మరి ఎన్నో ఇటువంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఉన్నత స్థాయికి వెళుతూ ఉన్నత పదవులను పొందాలని రాజకీయ భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి వెళ్లాలని నాయకులు మేధావులు అభిమానులు స్థానిక ప్రజలు ఆశీర్వదిస్తూ దీవించారు,చరిత పుట్టినరోజు సందర్భంగా మాట్లాడుతూ పుట్టినరోజుకి ఆహ్వానిచ్చిన వారు ప్రతి ఒక్కరు విచ్చేసి ప్రతి ఒక్కరి సీనియర్ రాజకీయ నాయకులు అధికారులు అనధికారులు మేధావులు అభిమానులు ప్రజలు విచ్చేసి నాకు ఆశీర్వాదాలు అందించిన ప్రతి ఒక్కరికి రుణపడి రాజకీయ నాయకులు అధికారులు అనధికారులు మేధావులు అభిమానులు ప్రజలు విచ్చేసి నాకు ఆశీర్వాదాలు అందించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటూ ఎన్ డి ఏ ప్రభుత్వము నుండి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల కోసం రాష్ట్రానికి అభివృద్ధి పథంలో ఎల్లవేళలా కృషి చేస్తాను అంటూ చరిత ఈ సభను ఉద్దేశించి నాయకులకు అధికారులకు ప్రజలకు అభిమానులకు అభివాదం చేశారు. నా కొన ఊపిరి ఉన్నంతవరకు ఎన్డీఏ ప్రభుత్వానికి అన్ని విధాలా కట్టుబడి సాయి శక్తుల పార్టీ కోసం కార్యకర్తల కోసం నాయకుల కోసం అభిమానుల కోసం ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ ముందుకు వెళ్తాను అని ఈ సభాముఖంగా నేను మనస్ఫూర్తిగా ఆచరిస్తూ ముందుకు వెళుతూ కట్టుబడి ఉంటాను అని ఈ సభాముఖంగా అందరికీ తెలియజేస్తున్నాను అంటూ పుట్టినరోజు సందర్భంగా చరిత సభాముఖంగా తెలియజేశారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710